నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం డిసెంబర్ 03, 2024 www.navatelangana.com









కదంతొక్కిన ఎర్రదళం..



అదానీ, అంబానీ పెట్టుబడిదారుల దోపిడీకి మోడీ అండగా ఉన్నారంటూ ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శన

చంటిబిడ్డతో బహిరంగసభకు వచ్చిన మహిళా కార్యకర్త





21వ మహాసభలకు 21 బతుకమ్మలతో నాయకులకు స్వాగతం పలికిన మహిళా కార్యకర్తలు



ఎరుపుమయంగా మారిన మిర్యాలగూడ

మిర్యాలగూడలో మహా ప్రదర్శన, భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా మిర్యాలగూడలో సోమవారం ఎర్రదళం కదం తొక్కింది. మహాసభల సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు, జెండాలు, ప్రధాన రహదారిపై తోరణాలతో అలంకరించారు. దీంతో మిర్యాలగూడ మొత్తం ఎరుపుమయంగా మారింది. సోమవారం మధ్యాహ్నం హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఎన్ఎస్పీ క్యాంపు వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. డప్పు కోలాట దళంతో వేలాది మంది ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఎర్రచొక్కాలు, ఎర్ర చీరలతో కామ్రేడ్లు కనిపించి ఎరుపుమయంగా చేశారు. ఈ ప్రదర్శనలో వికలాంగులు, చంటి పిల్లలతో బాలింతలు పాల్గొనడం విశేషం. స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో జరిగిన బహిరంగసభలో సీపీఎం నాయకులు ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని అభివాదం తెలిపారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటపాటలతో అలరించారు. 3 గంటలకు ప్రారంభమైన మహా ప్రదర్శన 4 గంటలకు ఎన్ఎస్పీ క్యాంపుకు చేరుకుంది. 4 గంటలకు ప్రారంభమైన బహిరంగ సభ 5.15గంటలకు ముగిసింది. 21 మంది మహిళలు తయారు చేసిన బతుకమ్మలను వేదికపై అందజేశారు. అందులో కూరగాయలతో తయారుచేసిన బతుకమ్మ ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా 3,4 తేదీల్లో ప్రతినిధుల సభ జరిగే బృందావన్ గార్డెన్ వద్ద ప్రత్యేక ఫ్లెక్సీలు, తోరణాలతో అలంకరించారు. దీంతో కార్యకర్తలో ఉత్సాహం నిండుకుంది.



పోరాటాలతో జిల్లాకు పూర్వ వైభవం

- ఉద్యమాలతో ప్రజల్లో చైతన్యం, దిక్సూచి కానున్న మహాసభలు
- బహిరంగ సభలో రాఘవులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

భవిష్యత్తులో బలమైన ప్రజాపోరాటాలు నిర్వహించి సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం తీసుకొస్తామని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా 21వ జిల్లా మహాసభల సందర్భంగా సోమవారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ క్యాంపులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మహాసభలు ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తాయని, గతంలో చేసిన పోరాటాలు, ఉద్యమాలు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ప్రజాపోరాటాలపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉద్యమాలు సాగిస్తామని, త్వరలోనే కమ్యూనిస్టులకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. నోటుకు ఓటు ఇచ్చే విధానం లేకుండానే



ప్రజా ఉద్యమానికి పునాది వేస్తామని, గెలిచినా, ఓడినా ఎన్నికల్లో పోటీలో ఉంటూనే ప్రజా పోరాటాలు చేస్తామని తెలిపారు. పోరాటాలే ఎర్రజెండాకు ఊపిరి అని, దాని ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. గత మూడు సంవత్సరాల పాటు నల్గొండ జిల్లాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ప్రజా ఉద్యమాలపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ ఉద్యమాలు జిల్లా పార్టీ బలోపేతానికి దిక్సూచిగా నిలుస్తాయన్నారు. సీపీఐ(ఎం) పార్టీ చేసే ఉద్యమాలకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలుపాలన్నారు. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్ మాట్లాడారు. సయ్యద్ హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, లక్ష్మీనారాయణ, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి భవాండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి వరలక్ష్మి, రేమిడల పరశురాములు, ఆయూబ్, చౌగాని సీతారాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ విధానాలు దేశ సార్వభౌమత్వానికి ముప్పు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ టౌన్

బీజేపీ తన మతోన్మాద విధానాలతో దేశ సార్వభౌమత్వాన్ని మంట కలిపే విధంగా ఉందని, దానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు అవసరమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్లగొండ జిల్లా 21వ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ దేశ ప్రజల మేలు కంటే మతత్వాన్ని చొప్పించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్, మనువాద సిద్ధాంతాలతో సనాతన ధర్మం పేరుతో దేశాన్ని మతరాజ్యాంగా మార్చే కుటిల యత్నం చేస్తుందన్నారు. పొరుగు దేశాలైన పాకిస్తాన్, మరికొన్ని ఇస్లాం దేశాల మాదిరిగా భారతదేశాన్ని మతరాజ్యంగా మార్చాలని చూస్తే.. ప్రజాతంత్ర లౌకిక శక్తులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. బీజేపీ ఎన్నికలకు ముందు, ప్రజల ఓట్ల కొరకు మసుబూసి మారేడు కాయలమ్మినట్లుగా వాగ్దానాలు చేసిందన్నారు. తెలంగాణలో సైతం మత చిచ్చు రేపే విధంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలకు ముస్లింలకు మధ్యన తగాదా పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక సిద్ధాంతాలను కాలరాసే ప్రయత్నంలో బిజెపి ఉందన్నారు. రేవంత్ రెడ్డి పాలన సంవత్సర కాలం గడిచినా ఇచ్చిన వాగ్దానాలలో కేవలం రెండింటిని అమలుపరిచి చేతులు దులుపుకుందన్నారు. గత ప్రభుత్వాన్ని అనుసరించిన ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలైందని, ఖజానా పూర్తిగాఖాళీ అయిందని కాలం వెళ్ళిపొస్తున్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు 12000 సాయం అందిస్తామని ఆసరా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం దాటవేసే కార్యక్రమంలో ఉందని విమర్శించారు. మూసి ప్రక్షాళన పేరిట పేదల పేదల ఇల్లు కూలిస్తే సహించబడునున్నారు. లగచర్లలో పేదల భూములను స్వాధీనం చేసుకొని అక్కడ ఫార్మా కంపెనీ కట్టాలన్నదాన్ని సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగానే ఆ నిర్ణయానికి స్వస్తి పలికారు అన్నారు. తెలంగాణ గడ్డ పౌరుషాల కిల్లయని ఈ గడ్డపై అన్యాయాలు అక్రమాలు దొరికితే ఎదురించే పోరాట వారసత్వం తెలంగాణ ప్రజలకు ఉందన్నారు. తెలంగాణలో బిజెపి కంటున కలలను కళ్ళలు చేసేందుకు వామపక్ష ప్రజాతంత్ర వాదులు అర్థం కావాలని ఆయన కోరారు.

కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశ సంపద



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

దేశ సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టాడని, రాష్ట్రంలో కాంగ్రెస్ మూసీ పేరుతో రాజకీయాలు చేస్తే మురికిలో కొట్టుకుపోతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన 21వ జిల్లా మాసభలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది ఏండ్ల ఏడు మాసాలు అవుతున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్ ఎవరి ప్రయోజనాల కోసం ప్రవేశపెడుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. మోడీ పదేండ్ల కాలంలో 100 తప్పులు చేశారన్నారు. నిరుద్యోగం, అప్పులు, మత విద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని హెూల్సేల్గా అమ్మడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర లేదని వ్యవసాయం దండగ అయ్యేలా చేస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికుల కు నష్టం కలిగించే నల్ల చట్టాలను అమలు చేసేందుకు కుట్ర పడుతున్నారన్నారు. విద్య, వైద్యం, శాంతి, సమైక్యత కోసం పనిచేయకుండా ప్రజల మధ్య కుల, మత, వర్గ, ప్రాంత వైశ్యామ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇలానే పరిపాలన కొనసాగితే దేశంలో అసమానతలు పెరుగుతాయన్నారు. అందరిని ఏకం చేసే బలమైన పార్టీ కమ్యూనిస్టు పార్టీఅని ,శాంతి మతసామరస్యం వర్ధిల్లాలని కోరుకుంటుందన్నారు. ప్రజా పోరాటాలు నడిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో సంవత్సరం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని, ప్రభుత్వాన్ని నిల తీయాల్సి వస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో యుద్ధాలు జరుగుతున్నాయి అన్నారు. బాంబులు పేలుస్తామని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు తప్ప వాస్తవం లేదని, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజమైన పోరాటాలు చేస్తూ ఉద్యమాల బాంబులు పేలుస్తామన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ పార్టీ అని, వెనకబడి ఉండొచ్చు గాని కెరటంల వెనక్కు వెళ్లి ఉప్పొంగే పార్టీ అన్నారు. కమ్యూనిస్టు బలహీనపడటం వల్ల, చట్టసభల్లో లేకపోవడం వల్ల చాలా నష్టం జరుగుతుందని, మేధావి వర్గం అభిప్రాయం వ్యక్తం చేస్తుందని తెలిపారు. మహాసభల ద్వారా సమస్యలను సమగ్రంగా చర్చించి పరిష్కారం కోసం పోరాటాలు చేపడుతామన్నారు. జిల్లాలో లిఫ్టులు, వరద కాలువ, టెన్నల్ ,డబుల్ బెడ్రూం ఇల్లు, నిరుద్యోగ సమస్య వంటి వాటిపై చర్చించి పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్ రెడ్డి, పాదూరు శశిధర్ రెడ్డి, పరశురాములు, గాదె పద్మమ్మ, పోలేబోయిన వరలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-వేములపల్లి

చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన 21వ జిల్లా మహాసభలో పాల్గొని మాట్లాడుతూ... నల్లగొండ జిల్లా పోరుగడ్డపై ఎన్నో త్యాగాలు చేసి సమస్యల కోసం ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందన్నారు. వారి స్ఫూర్తితో మళ్ళీ పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదన్నారు. ప్రజల్లో వెలుగులు నింపే విధానాలను అవలంబించేది కమ్యూనిస్టు పార్టీ ఒకటే అన్నారు. కూడు, గూడు, విద్య, వైద్యం,ఉపాధి కల్పించడమే కమ్యూనిస్టుల విధానం అన్నారు. కేంద్రంలో బీజేపీ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, నిత్యవసర ధరలు పెరిగాయని ప్రజలకు విద్యా, వైద్యం దూరమైందన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ప్రధానమంత్రి పథకం ద్వారా ఇల్లు నిర్మిస్తామన్న పథకం జాడలేదన్నారు. రైతుల అభివృద్ధి కోసం స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకపోవడంతో వ్యవసాయ రంగం నష్టాల పాలవుతుందన్నారు. ప్రశ్నించిన వారిపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపుతో జైలు పాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. లింగ వివక్ష చూపుతూ మహిళలపై దాడులు అత్యాచారాలు ఎక్కువై పోయాయన్నారు. టిఆర్ఎస్ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి అమలు చేయలేదన్నారు. వాగ్దానాలు అమలు చేయకుండా నియంతృత్వ పాలన కొనసాగించిందని అందుకే పతనమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కమ్యూనిస్టు ద్వారానే ప్రజలు చైతన్యం కావాలని, కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల వాగ్దానాలు అమలు చేసేందుకు చేపట్టే పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికారి మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీశైలం, నాగార్జున, ప్రమీల, నాగిరెడ్డి, ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ గౌతంరెడ్డి, పాదూరు శశిధర్ రెడ్డి, వరలక్ష్మి రెండు శ్రీనివాస్ చౌదరి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

'విద్యార్థులు ఇష్టపడి చదవాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



విద్యార్థులు తమ విద్యభ్యాసాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మోటివేషనల్ స్పీకర్ ఎలగందుల ఉపేందర్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని ఎండిఆర్ పాఠశాలలో ఆయన మోటివేషనల్ స్పీచ్‌ని ఇచ్చారు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పలు విషయాలను తెలియజేశారు క్రమశిక్షణ పట్టుదల ప్లానింగ్ తో కష్టపడి చదివితే వారు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేశారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించుకోవడానికి విద్య అనేది జీవితంలో వారికి ఒక విలువైన ఆయుధం వంటిది అన్నారు ఒత్తిడిని ఎలా అధిగమించాలి చదువుకున్న విషయాలు మర్చిపోకుండా ఉండటం జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించటం తదితర విషయాలపై విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి ఏవో నర్సిరెడ్డి వి భగత్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ అసోసియేషన్
జిల్లా సీనియర్ ఉమెన్స్, మెన్స్ జెట్ల ఎంపిక

నవతెలంగాణ-చింతలపాలెం

ఈనెల 7, 8, 9 తేదిలలో జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ ఉమెన్స్ క్రీడ పోటీలకు, డిసెంబర్ 13, 14, 15 తేదీలలో మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ మెన్ క్రీడా పోటీలకు సూర్యాపేట జిల్లా పురుష, మహిళ జట్లను ఎంపిక చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.సంపత్ వర్మ(దళపతి),ఉస్మాన్ షేక్ విలేకరులతో ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాలెం మండలం నందు సీనియర్ ఉమెన్స్, మేన్స్ సూర్యాపేట జిల్లా జట్టుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంపిక శిబిరానికి డిసెంబర్ 4వ తేదిన ఉదయం 10 గంటలోగా హాజరుకావాలని సూచించారు. వివరాల కోసం 8008651767, 9505937867 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- మూసీ ప్రాజెక్టును ఆధునీకరించాలి
- ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేపట్టి చివరి భూములకు నీరు అందించాలి
- నాగార్జునసాగర్ ఎడమ కాలువను అభివృద్ధి చేయాలి
- లిఫ్టుల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలి
- జిల్లా మహాసభలకు ఆర్థికంగా, హార్దికంగా సహకరించిన వారికి ధన్యవాదాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని మూసీ ప్రాజెక్టును సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టు పరిధిలో గేట్లు, షెటర్స్, కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని ప్రభుత్వం తక్షణమే మూసిప్రాజెక్టును ఆధునికరించాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువలో కంప చెట్లు పెరిగి నీళ్ల పారే పరిస్థితి లేదన్నారు. వెంటనే కంప చెట్లను తొలగించి. ఎస్సారెస్పీ కాలువపై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సారెస్పీ పరిధిలోని తూములు, గేట్లను మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ సిమెంటు లైనింగ్ నిర్మించిన వెంటనే లైనింగ్ మరమ్మత్తులకు గురవుతుందని అలా కాకుండా శాశ్వత పరిష్కారం చూడాలన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్టులను ఆధునికరించడంతో పాటు ప్రభుత్వమే లిఫ్టుల నిర్వహణ చేపట్టాలని కోరారు. లిఫ్టుల పరిధిలో సిబ్బందిని నియమించి వారికి వేతనాలు పెంచి సకాలంలో అందించాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కై జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించాలని సూచించారు. నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేటలో జరిగిన సిపిఐఎం జిల్లా మూడవ మహాసభలకు ఆర్థికంగా, హార్దికంగా సహకారం అందించిన జిల్లా ప్రజానీకానికి పట్టణ ప్రజలకు పార్టీ జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లా పల్లి నరసింహారావు, ఎల్గూరి గోవింద్, మద్దెల జ్యోతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎంరాంబాబు,నాయకులు చిన్నపంగా నరసయ్య పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు తో కలసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఆగష్టు30 నుండి సెప్టెంబర్ మొదటి వారం వరకు సంభవించిన తుఫాన్ వలన నష్టపోయిన వివిధ శాఖలకు సంబంధించిన ఆస్తులకు నష్ట పరిహారం చెల్లించు నిమిత్తం విపత్తు నివారణ కమిటీ మంగళవారం జిల్లాకు వస్తున్న సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అనగా ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, స్కూల్, కాలేజీ కస్తూర్బా విద్యాలయాల బిల్డింగ్స్, వ్యవసాయ శాఖ కు సంబంధించిన నష్టం,ఉద్యానవన శాఖ శాఖకు సంబంధించిన నష్ట వివరాలను ఆయా శాఖల అధికారులు రిపోర్టు తయారుచేసి నష్టం వివరాలను, వాటికి సంబంధించిన ఫోటోలను ఆల్బమ్ రూపంలో తయారుచేసి అందజేయాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి లో భూ సమస్య లపై 32 దరఖాస్తులు, డిఆర్‌డిఓ 7, మున్సిపాలిటీ 4, డిపిఓ 1, డిఏఓ2, డిఎం.హెచ్. ఓ 3 ఇతర శాఖలకు సంబంధించి 23, మొత్తం 72 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు, డిఎంహెచ్ఓ కోటాచలం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్,డిపిఓ నారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎఫ్ఓ సతీష్ వివిధ శాఖల అధికారులు, అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవ తెలంగాణ-కోదాడ టౌన్

గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రూ.25 కోట్లతో ఎన్‌హెచ్ 9 నుండి మోతె వరకు డబల్ రోడ్డు నిర్మాణం, 20 కోట్లతో బరాఖత్ గూడెం నుండి కాగితా రామచంద్రపురం వరకు డబల్ రోడ్డు నిర్మాణం, రూ.25 కోట్లతో శాంతినగర్ నుండి నడిగూడెం వరకు డబల్ రోడ్డు నిర్మాణం, రూ.16 కోట్లతో ఆకుపాముల నుండి రత్నవరం వరకు డబల్ రోడ్ నిర్మాణం, రూ.18 కోట్లతో కోదాడ పట్టణంలోని లారీ ఆఫీస్ నుండి కొమరబండ జంక్షన్ వరకు ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ, 8 కోట్లతో కోదాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయ శంకుస్థాపన, 20 కోట్లతో చనుపల్లి నుండి అనంతగిరి వరకు డబల్ రోడ్ నిర్మాణం, రూ.10 కోట్లతో ఆకుపాములలో నైపుణ్య అభివృద్ధి కేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పడిని తర్వాత గత ఏడాది డిసెంబర్ 9న అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. ప్రజలు అభివృద్ధిని మాత్రమే చూస్తున్నారని ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాజీ శాసనసభ్యులు, వేనేపల్లి చంద్రావు ఆర్డీఓ సూర్యనారాయణ, ఏసీపీ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, సంబంధిత అధికారులు వివిధ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి జైపాల్ రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మునగాల: కోదాడ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో రోడ్ల మరమ్మతులు అభి వృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆ కుపాముల నుంచి రత్నవరం వరకు రూ.16కోట్లతో చేపట్టే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే పద్మావతితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో100కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ శా సన సభ్యులు ఉత్తమ్ పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా గ్రంధాలయ సంస్థ చై ర్మన్ వంగవీటి రామారావు,మాజీ శాసనసభ్యులు వి చంద్రావు, ఆర్డీఓ వేణుమాధవ్,ఏసీపి నాగే శ్వరరావు,పాల్గొన్నారు.

మోతె: కోదాడ నియోజకవర్గ అభివృద్దే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం నుండి మునగాల మండలంలోని మోద్దుల చెరువు వరకు రూ.25 కోట్లతో మంజూరైన తారు రోడ్డుకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారము ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్న మన్నారు మహిళలకు ఉచిత బస్ పాస్ గృహ అవసరాలకు విద్యుత్తు 200 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి జిల్లా కలెక్టర్ తేజ స్ నందాలాల్ పవర్ మాజీ ఎమ్మెల్యే చంద్రావు తాసిల్దార్ సంఘమిత్ర మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల పెన్షన్ అమలు చేయాలి

- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుపేర్ల నాగయ్య

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.1000 చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలు పెన్షన్ ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు అని హామీని వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మికులతో ధర్నా నిర్వహించరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలలో వ్యవసాయ కార్మికులకు సంవత్సరం రూ.12,000 పథకాన్ని ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయకపోవడానికి తీవ్రంగా ఖండించారు. వాస్తవానికి వ్యవసాయ కూలీలకు ఎలాంటి ఆధారం లేదని, సంవత్సరం పొడుగునా పనులు దొరకక అర్థాకళితో పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు వీరికి వచ్చే కూలీ డబ్బులకు మధ్య వ్యత్యాసం ఉన్నందున జీవనం గడవడం కష్టం అయిపోయిందన్నారు.అందుకని నెలకు వెయ్యి రూపాయలు కాకుండా అదనంగా మరొక వెయ్యి రూపాయలు ప్రకటిస్తూ సంవత్సరానికి 24 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మూడు ఎకరాలలోపు భూమి కలిగిన వారిని కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వ్యవసాయ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వ్యవసాయ కార్మికులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనగడ సాగించలేదని ఆయన గుర్తు చేశారు.వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల భవిష్యత్తులో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, గులాం హుస్సేన్,పిడమర్తి లింగయ్య,రజాక్,రాయల రాజ్ కుమార్, శంకర్,ప్రసాద్, రమేష్, విజయ్, ఉపేందర్, మోహన్,జాన్ సుందర్, శ్రీను,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-నాగారం

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఈటూరు గ్రామ ఆవాసం ప్రగతి నగర్ లో సోమవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశువుల పాక కు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో రోజువారి క్రమంలో భాగంగా గంట గీతారెడ్డి పశువుల పనులను చేయడానికి పశువుల పాకలోకి వెళ్లి పాకలో ఉన్న పైపును పట్టుకోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు స్థానిక ఎస్సై ఎం ఐలయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో పాఠ్యాలు బోధించే తీరును ప్రశంసించారు. నైతిక విలువలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అండెం ఫౌండేషన్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-తుంగతుర్తి

అండెం ఫౌండేషన్ ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని మండల పరిధిలోని అన్నారం గ్రామం ప్రజలు పేర్కొంటున్నారు. సామాజిక సేవా దృక్పథంతో స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి అండెం వెంకట్ రెడ్డి 35 వేల రూపాయల విలువ గల ఫ్యాన్లు,ట్యూబ్ లైట్లు,విద్యుత్ పరికరాలు అందించారు.గతంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం లక్షలు వెచ్చించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని ఫౌండేషన్ సభ్యులు వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కాలనీ సభ్యులు వెంకట్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యాంప్రసాద్,మాజీ సర్పంచ్ అనోక్, రాయుడు, యేసు, సతీష్, రాములు, వెంకన్న పోతరాజు పాల్గొన్నారు.

పోలీసు విధులు చాలా ప్రత్యేకమైనవి

- ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం
- లక్ష్యాలు, సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం
- లక్ష్యంతో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి
- క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలి
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవని ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ క్లిష్టమైనదని సవాళ్లతో, లక్ష్యాలతో కూడినదని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లాకు వచ్చిన 281 మంది నూతన కానిస్టేబుల్‌లకు సోమవారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో విధుల నియామక, పోలీస్ స్టేషన్ నియామక పత్రాలను ఆయన అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుందని కావున చక్కని యూనిఫాంలో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అని పేర్కొన్నారు.ఆర్మడ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విధంగా క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలని, సమయానికి విధులకు చేరుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కాగా ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ లో ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 281 మంది నూతన కానిస్టేబుల్స్ జిల్లా కు వచ్చారు. ఇందులో 197 మంది సివిల్ కానిస్టేబుల్స్, 84 మంది ఏ.ఆర్ కానిస్టేబుల్స్ ఉన్నారు.ఈ సందర్భంగా నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. సివిల్ విభాగంలో పురుషులు 129 మంది, మహిళలు 68 మంది,ఏ.ఆర్ విభాగంలో పురుషులు 65 మంది, మహిళలు 19 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్మడ్ ఇన్స్పెక్టర్స్ లు నారాయణ రాజు, నరసింహ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, అన్వర్, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా కళాకారులారా.. ఉద్యమాలకు ఊపిరిలూదండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజలు చైతన్యం అయ్యేవిధంగా తమ కలలకు గాళాలకు పదును పెట్టి ఉద్యమాలకు ఊపిరులూదాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం భవన్ లో తెలంగాణ ప్రజా నాట్యమండలి సూర్యాపేట జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కళ ప్రజా చైతన్యానికి ఆయుధమని, సామాజిక రుగ్మతలపైయువతను, చైతన్యం చేయాల్సిన బాధ్యత కళాకారులదేనన్నారు. గత రెండు దశాబ్దాలు కాలంగా భారత రాజకీయాలు మతం బారిన పడ్డాయని, రాజకీయాల్లోకి రాముడిని గుంజి ఒక రాజకీయ పార్టీ అబ్బుం గడుపుకుంటున్నదని, దేశ ప్రజలకు విద్య వైద్యం ఉపాధిసామాజిక న్యాయం లభించాలంటే దేశంలో రాష్ట్రాల్లో వామపక్ష ఉద్యమం బలోపేతం కావడం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,ప్రజానాట్యమంలి జిల్లా నిర్మాణ బాధ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య ప్రధాన కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు చామల అశోక్, గోపన బోయిన వెంకటేశ్వర్లు ఎడెల్లి శ్రీకాంత్ ప్రభాకర్ రామిరెడ్డి తాళ్ల సైదులు పాల్గొన్నారు.

ఓరుగంటి సత్యనారాయణ మృతి పట్ల ప్రముఖుల సంతాపం



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. దీంతో స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపాటి నర్సయ్య,మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జిల్లా ఆర్యవైశ్య రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెండెం రామ్మూర్తి, కిషన్ రావు, తుంగతుర్తి మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీంద్రావు,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలవరపు సంతోష్, పుల్లయ్య, నల్లు రామచంద్రారెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు తాటి విజయమ్మ, బుర్ర శ్రీనివాస్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి తోపాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్యులు పాల్గొని భౌతిక గాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

ప్రభుత్వ భూములలో నివాసముంటున్న పేదలకు కులగణన చేయాలి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడ కుడ శివారులో సర్వే నెంబరు 126, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 243, 244 ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికి ప్రభుత్వం ప్రకటించిన సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన సర్వే జరపాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పేదలు ఈ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు.వారికి ఇంటి నెంబరు కరెంట్ బిల్లు లాంటి ఆధారాలు లేవని, ఇది సాకుగా చూపి మండల తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్లు వీరిని కులగలను సర్వే చేయకుండా ఆపినారని ఆయన ఆరోపించారు. కేవలం ఇంటి నెంబర్ లేనంత మాత్రాన కులగణన చేయకుండా ఎలా ఆపుతారని, రాజకీయ ఆర్థిక సామాజిక సర్వే ఎలా పరిపూర్ణ అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. పరిపూర్ణత లేని కులగనన చేయడం వలన ప్రభుత్వం ఏం సాధించదల్చుకుందో అర్థం కావట్లేదు అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న వారిని కులగణన సర్వేలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, టీయుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, మోహన్,జాన్ సుందర్, రజాక్, సైదులు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

400 గ్రాముల గంజాయి స్వాధీనం

నలుగురిపై కేసు నమోదు



నవతెలంగాణ కోదాడరూరల్

గంజాయిని క్రయవిక్రయిస్తున్న నలుగురు వ్యక్తుల నుండి 400 గ్రాముల గంజాయి పలీసులు స్వాధీనం చేస్తున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఆప్కారి సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీసుల బృందం మండల పరిధిలోని చిమిర్యాల వంతెన వద్ద రూట్ వాచ్ , వాహన తనిఖీలు నిర్వహించారు.ఒక పల్సర్ బైక్ , (250)గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. పట్టణ శివార్లలో రూట్ వాచ్ , వాహన తనిఖీలను నిర్వహిస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు వద్ద నుండి (150)గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మొత్తం మీద రెండు కేసులు కాగా వారు నలుగురు వ్యక్తుల వద్ద నుండి 400 గ్రాముల గంజాయి ఒక పల్సర్ బైకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయించిన అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిటేట్ సభ్యులు చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు నీటిపారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి, మాజీ శాసనసభ్యులు వెనేపల్లి చంద్రావు గారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాల బొకేలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటి పులి వెంకటేష్ కొండల్ రెడ్డి గంధం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు బాధ్యతతో పనిచేయాలి:ఎస్సై నరేశ్

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రతి ఒక పోలీస్ బాధ్యతతో పనిచేయాలని గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ కోరారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో సోమవారం నూతనంగా విధుల్లో చేరిన 8 మంది పోలీస్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం పాటుపడాలని ప్రజల సంరక్షణ ధ్యేయంగా బాధ్యతతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తూ విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించాలన్నారు పోలీసు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని అటువంటి పోలీసు వృత్తిలో ఎంపికైనందుకు గర్వించాలన్నారు. 2024 బ్యాచ్కు చెందిన ఐదుగురు కానిస్టేబుల్ ముగ్గురు మహిళ కానిస్టేబుల్ మొత్తం ఎనిమిది మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు పోలీసులు తమ బాధ్యతలను నిర్వహించే క్రమంలో తమ సహకారం ఉంటుందని ఎస్ఐ నరేష్ తెలిపారు.

గురుకుల హాస్టల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల హాస్టల్‌ను ఆర్డీవోతో కలిసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లిదండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని కోరారు. హాస్టల్‌లో టాయిలెట్స్‌ను వంట గదిని సందర్శించారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్పందిస్తూ చాలా బాగుందని తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పభుత్వం సీయం రేవంత్‌రెడ్డి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందిస్తున్నారన్నారు.



దివీస్ వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు

నవతెలంగాణవలిగొండ రూరల్

మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని 145 మంది విద్యార్థులకు చౌటుప్పల్‌లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో పాఠశాలల్లో ఉచిత హెల్త్‌క్యాంపు నిర్వహించి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, ప్రధానో పాధ్యాయులు నగేష్, లింగయ్య, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బాలచందర్‌గౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయ కులు డాక్టర్ బుర్రి బాలచందర్‌గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో సుమన్‌గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్‌ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటి గార్డ్స్ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకుంటే పరిశుద్య పనులను నిలుపుదల చేసి త్వరలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ తెలిపారు. సోమవారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్‌కాంట్రాక్ట్ కార్మికులు సులోచన, భారతమ్మ, కృష్ణనాగరాణి, లలిత, కృష్ణవేణి, లక్ష్మయ్య, విజయలక్ష్మి, మమత, సురేఖ, పద్మ, రేణుక, లక్ష్మి, నరేష్, పాల్గొన్నారు.

కక్కిరేణిలో రక్తదానం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో కన్నెబోయిన నవీన్ (గురు)యాదవ్ జ్ఞాపకార్థంగా సోమవారం గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్‌లో గురు యువసేన ఆధ్వర్యంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కన్నెబోయిన జగన్, పిట్ట రామిరెడ్డి, మాదురి సోమేశ్వరరావు, వేముల సైదులు, దయాకర్, అనిల్, బోడ సైదులు, గురు యువసేన సభ్యులు మాంద్ర విష్ణు, పాపని జయప్రకాష్, గుండెపూరి విష్ణు, బాసాని మహేష్, మర్రి నరేష్, కృష్ణ, కన్నెబోయిన రాకేశ్, విష్ణు, నవీన్, శివకుమార్, నవీన్, సాగర్ల రమేష్, చింతల నరేందర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల చంద్రయ్య మృతి చెందడంతో సోమవారం మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ చంద్రయ్య భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. రూపాయలు హార్థిక సాయం అందజేసిన నివాళులర్పించిన వారిలో నల్ల శంకరయ్య, మేడి అంజయ్య, మండల జానీ, బోదాసు పెద్దిరాజ్, పుట్టాల నర్సింహ, బంగారుగాళ్ల దాని, రుద్రాల విక్కీ, పబ్బు మచేందర్ తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలివ్వాలని వినతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని పల్లెర్ల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన ఐదు నెలల వేతనాలను ఇవ్వాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములునాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జూలై నుంచి నవంబర్ వరకు వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ గడవక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో కార్మికులు నోములస్వామి, పద్మ, లోడీ శ్రీకాంత్, యాదయ్య,పాపయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేసిన వేమవరపు సుధీర్‌బాబు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిర్నెముల గ్రామంలో బీఆర్ఎస్ మండల మహిళా కార్యదర్శి బొజ్జ కోటమ్మ భర్త శ్రవణ్ అకాల మరణం పొందడంతో సోమవారం జనంపల్లి మాజీ ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు భౌతికకాయాన్ని సందర్శి ంచారు.పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. రూ .5వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఆవుల శ్రీధర్, నరేందర్, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపేది వామపక్షాలే

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజా సమస్యలు వెలికి తీయాలన్నా, ప్రభుత్వ పాలకులను ప్రశ్నించి వాటికి పరిష్కారం మార్గం చూపాలన్న వామపక్షాలే కీలకమని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్య క్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమా జంలో పేదలు, బలహీనులు పాలకులను ప్రశ్నించలేరని, ప్రశ్నకు బలాన్ని ఇచ్చి, గొంతెత్తి పేదల పక్షాన నిలబడి ప్రశ్నించేది కమ్యూని స్టులేన న్నారు. ప్రశ్న బ్రతికి ఉండాలంటే వామపక్షాలను బలపరచాలని సూచించారు. ఈనెల 15న చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభను, జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కందుల హనుమంతు, భావాండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, బోయిని ఆనంద్, పల్లె సతీష్, బోళ్ల వెంకన్న, సంతోష్ పాల్గొన్నారు.



బెల్టు షాపు యజమానిపై కేసు నమోదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో బోయ దానయ్య ఇంట్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి చేసి 14 బీర్ల సీసాలు 6 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని సోమవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు. గతంలో బోయ దానయ్యపై కేసులు నమోదయాయని తెలిపారు.

చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోత్కూర్

ఈనెల 10న చేనేత బడుగు పేకల ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయాలని చేనేత రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ కార్మికులను కోరారు. ఈ సందర్భంగా మోత్కూర్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల అధ్యయనం యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పాశికంటి లక్ష్మి నర్సయ్య గారు, చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కూరపాటి రాములు సహకార సంఘం అధ్యక్షులు శ్రీ జెల్ది రాములు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పోచం కన్నయ్య, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ యం వెంకటేశ్వర్లు, పట్టణ పద్మశాలి అధ్యక్షులు శ్రీ పోచం బిక్షపతి, చేనేత నాయకులు కొక్కులసత్యనారాయణ, వంగరి బుగ్గరాములు పాల్గొన్నారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవ వేతనం అందజేత

నవతెలంగాణ-మోటకొండూర్

నాంచారిపేట ప్రాథమికపాఠశాలలో విద్యావాలంటరీగా పని చేస్తున్న గంధమల్ల మౌనికకు శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవ వేతనం అందజేశారు ఈ కార్య క్రమంలో కంది శశిధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, శ్వేతా రెడ్డి చైర్‌పర్సన్ కందిచంద్రకళ, వెంకట్‌రాంరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మా ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.రజిత, జ్యోతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

15న చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) గొప్ప బహిరంగ సభ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వేలాది మందితో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులు,శ్రేయోభిలాషులు సబ్బండవర్గాల ప్రజలతో పెద్దఎత్తున బహిరంగ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బీవి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారన్నారు.బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మహాసభల విజయవంతం కోసం ఇప్పటికే సీపీఐ(ఎం) శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 8,9 తేదీలలో అన్ని మండలాల్లో బైక్‌ర్యాలీలు, 10,11వ తేదీలలో జీపు ప్రచారం 14న జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండాలు ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు.బహిరంగ సభలో జిల్లా పెండింగ్ సమస్యలపై నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని, ఈ మహాసభలో భవిష్యత్‌ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, రాచకొండ రాములమ్మ, బోలగాని జయరాములు, ఎంఏ ఇక్బాల్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డిచంద్రారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, గాడి శ్రీనివాస్, దూపటి వెంకటేష్, వేములభిక్షం, ప్రజాసంఘాల నాయకులు బోడ భాగ్య లావుడ్య రాజు, లలిత, వనం రాజు, కొండాపురం యాదయ్య, కొండ అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

గౌరెల్లి - భద్రాచలం జాతీయ రహదారిలో...

భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలి

- ఎకరానికి 2 ,3 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- భూ నిర్వాసితుల సంఘం, తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుండి భద్రాచలం కొత్తగూడెం వరకు చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ భూమికి బదులు భూమి లేదా ఎకరానికి రూ.2 కోట లనుండి రూ.3 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు మాటూరి బాలరాజు, కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భూనిర్వాసితుల సంఘం, తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు భూములు కోల్పోతున్న భూదాన్‌పోచంపల్లి మండల, పట్టణ, వలిగొండ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రాజెక్టుల పేరుతో, రోడ్ల పేరుతో, పరిశ్రమల పేరుతో వేలాదెకరాల భూములను రైతుల నుండి పంట పండే పచ్చటి పొలాలను తీసుకోవడం చాలా దారుణమని అన్నారు. భూదాన్‌పోచంపల్లి, వలిగొండ మండలాల్లో సుమారు 20 గ్రామాల్లోని 500 పైగా ఎకరాల భూమి గౌరెల్లి- భద్రాచలం జాతీయ రహదారికి రైతుల నుండి తీసుకుంటున్నప్పుడు వారికి సరైన నష్టపరిహారము చెల్లించే కాడ ప్రభుత్వ వైఖరి చాలా దారుణంగా ఉందని అన్నారు. అనాది నుండి భూమిని నమ్ముకుని జీవిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న రైతుల నుండి భూమిని లాగుకుంటే ఆ కుటుంబాలు ఏ విధంగా బతుకుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వము రోడ్డు కోసం తీసుకుంటున్న భూములు ఎకరానికి రూ.2 నుండి 3 కోట్ల రూపాయలు బహిరంగ మార్కెట్‌లో ధర ఉంటే కేవలం ఎకరానికి రూ.7.5 లక్షలు చెల్లిస్తామని చెప్పడం కరెక్టు కాదన్నారు. ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారము కనీసం ఒక గుంట భూమి కూడా కొనే పరిస్థితిలో లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వాస్తవ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆ ప్రాంతంలో ఆ భూములకున్న ధరలకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే భూదాన్ పోచంపల్లి, వలిగొండ మండలాలను గ్రీన్ బెల్ట్‌గా ప్రకటించిందని మరి అలాంటి భూములకు సరైన నష్టపరిహారం చెల్లించకపోతే ఆ ప్రాంత భూములు కోల్పోతున్న రైతులు ఏమి కావాలన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ తగిన బాధ్యత తీసుకొని భూములు కోల్పోతున్న రైతులందరికీ ఎకరానికి రెండు నుంచి మూడు కోట్ల రూపాయల వరకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆయా ప్రాంతాల్లో రోడ్డును వేయకుండా అడ్డుకుంటామని బాలరాజు, నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ధర్నా కార్యక్రమం దగ్గరికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి, కలెక్టర్‌కు భూములు కోల్పోతున్న రైతులతో కలిసి చర్చించిన అనంతరం వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు మంచాల మధు, భూ నిర్వాసితులు పిల్లాయిపల్లి మాజీ సర్పంచ్ అందెల హరీష్, గూడూరు బుచ్చిరెడ్డి, మల్ల రవీందర్, భీమిరెడ్డి నరేందర్ రెడ్డి, మామిళ్ల యాదయ్య, దేగల కిష్టయ్య గాధగోని మల్లేష్, వారాల శేఖర్ రెడ్డి, ఉడతల రాందాస్, గంగమోని మధు, కోట రంగారెడ్డి, భూపాల్‌రెడ్డి, లింగస్వామి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, జంగారెడ్డి, గోవర్ధన్, రాములు, పద్మ లక్ష్మమ్మ, విజయ రెడ్డి, ప్రసన్న లక్ష్మి కిష్టయ్య, సాయిలు, నరసింహ, పర్వతాలు, మహిపాల్‌రెడ్డి, మహేందర్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



భూ నిర్వాసితుల కమిటీ ఎన్నిక....

అనంతరం భూనిర్వాసితుల కమిటీ కన్వీనర్‌గా గూడూరు బుచ్చిరెడ్డిని, కోకన్వీనర్‌గా మల్ల రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు పై మరో ప్రజా పోరాటం తప్పదు

- పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిలపక్షాల నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఏర్పాటు చేయతలట్టిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీనీ లగచర్ల, దిలావర్పూర్ మాదిరిగా పూర్తి స్థాయిలో ఉపసంహ రించుకోవాలని, లేనిపక్షంలో మరో ప్రజా పోరాటం తప్పదని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండి రెహాన్, అఖిలపక్షాల నాయకులు సాల్వేరు అశోక్, ఫజల్ బేగ్ హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించారన్నారు. ప్రజాభి ప్రాయాన్ని గౌరవించకపోవడం శోచనీయమని, బాధాకరమని వారన్నారు.ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఫ్యాక్టరీ ఏర్పాటును ఉపసంహరి ంచుకున్నట్టు ప్రభుత్వం లేదా కాలుష్య నియంత్రణ మండలి ఎలాంటి ప్రకటన చేయకపోవడం ప్రజాభిప్రాయాన్ని గౌరవపరిచినట్లేనని, విలువ ఇవ్వనట్లేనని వారన్నారు.సిమెంటు కాలుష్య పరిశ్రమ ఏర్పడితే ప్రజారోగ్యం దెబ్బతింటుందని, పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లాజిస్టిక్ అనే పేరుతో పనులు మొదలు పెట్టాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితులలో పనులు జరగనీయవమని, సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును ఉపసంహరించుకునే దాకా ఎలాంటి పనులు చేయొద్దన్నారు.పరిశ్రమ పెట్టాలని యత్నిస్తే అడ్డుకొని తీరుతామన్నారు. మరో మహా ప్రజాపోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సాల్వేరు అశోక్, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేశం, ఎండి జమీరుద్దీన్, అఖిలపక్ష పార్టీల నాయకులు ఫజల్ బేగ్, కందుల హనుమంతు, పున్న వెంకటేశం, ఎస్.కె.చాంద్, నకిరేకంటి నరేందర్, నాసర్, గొరిగే సోములు, గురుక శివ, ఆముద లక్ష్మణ్, మునికుంట్ల లెనిన్, గొరిగే ఆది మల్లేష్, శానకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కోరుతూ సీఎంను కలిసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిధులు కోరుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డితో కలిసి హైదరాబాదులో సోమవారం ముఖ్యమంత్రి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ కేంద్రంలో, పలు మండలాల్లో పేరుకుపోయిన అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు నియోజకవర్గంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పునరుత్పాదక ఇంద్రవనరులు అనే అంశంపై జిల్లాలోని 17 మండలాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు బహుమతులను ఏడిఎన్ ప్రశాంత్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి హైదరాబాద్‌లోని ఎల్ బీ స్టేడియం దగ్గర ఉన్న ఆలియా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో డిసెంబర్ 3న రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో ఎస్.ఐశ్వర్య(టీజీఆర్ఎస్ జనంపల్లి,రామన్నపేట), ద్వితీయస్థానంలో బి.శివరామచరణ్ (బ్రిలియంట్ గ్రామర్ స్కూల్,చౌటుప్పల్), తృతీయస్థానంలో ఎం.భవాని, (జి.ప.ఉన్నత పాఠశాల,అనాజిపురం, భువనగిరి మండలం) నిలిచారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సహాయ సంచాలకులు ఎస్.ప్రశాంత్‌రెడ్డి,సెక్టోరియల్ అధికారులు శ్రీహరి అయ్యంగార్,పెసరు లింగారెడ్డి,రాధ, డీసీఈబీ సెక్రెటరీ పాండునాయక్, ఉపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



హామీలకే పరిమితమైన ప్రభుత్వం

- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా పాలన అంటూ, గంపెడు హామీలు ఇచ్చి చిటికెడు పనులు చేయక, కాంగ్రెస్ నాయకులు రోత మాటలు మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, ప్రజలకు ఏం చేశారని, ప్రజా పాలన పండుగలు చేస్తున్నారని ,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ ఒడ్డి సోమవారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఆలేరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఓ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడారు.అవ్వ ,అయ్యలకు రూ.2వేల పెన్షన్లు రూ. 4000 చేసినందుకా అని ఎద్దేవా చేశారు. రైతులకు ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున పంటసాయం అందిస్తానని, హామీ అమలు చేయలేదన్నారు. ఎన్నికల హామీలలో స్కూల్ విద్యార్థులకు స్కూటీలు ఇవ్వలేదని, మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పార్టీ నాయకులు పుట్ట మల్లేశం, కర్రె వెంకటయ్య, మొరిగాడి వెంకటేష్, గడ్డమీద రవీందర్, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, గాదెపాక నాగరాజు, చెక్కిల శ్రీనివాసు, పంతం కృష్ణ ,బీస కృష్ణంరాజు, పత్తి వెంకటేష్, మాడిశెట్టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గకేంద్రంలో మంగళవారం ప్రజా పాలనలో భాగంగా, ఆలేరు పాలసీతలీకరణ కేంద్రం నుండి బస్టాండ్ వరకు విజయోత్సవర్యాలీలో పాల్గొనేందుకు ఆలేరు ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10 తేదీన నిర్వహించనున్న ,చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం చేనేత కార్మికుల అధ్యయన యాత్రలో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు. అనంతరం చేనేత కార్మికులతో సమా వేశమై సమస్యలను తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధి ంచిన పలు సంక్షేమ పథ కాలను ఎత్తివేసిందని విమర్శి ంచారు. గతంలో రెండు వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించే వారన్నారు.ఇప్పుడు కేవలం రూ 200 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధి కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని చెప్పారు. చేనేత వస్త్ర పరిశ్రమను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చేనేత పడుగు పేకల ఆత్మీ య సదస్సుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు, పద్మశాలి పట్టణ అధ్యక్షులు పాశి కంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి ,చేనేత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గట్టు రాజు, మెరుగు శ్రీధర్, పద్మశాలి జిల్లా అధికార ప్రతినిధి గుజ్జ అశోక్, మెరుగు కృష్ణమూర్తి ,చింతకింది పెంటయ్య, ఎలగందుల యాదగిరి , బేతి శ్రీనివాస్ ,ఆడెపు పురుషోత్తం ,నారాయణ సిద్దులు ,శ్రీనివాస్, చేన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



దుర్వాసనను అరికట్టాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బయో డీజిల్ కంపెనీ ద్వారా వస్తున్న దుర్వాసనను అరికట్టాలని, కంపెనీ ద్వారా వెదజల్లే బూడిద గాలిలో కలిసి ఇండ్ల మీద పడకుండా జాగ్రత్త పడాలని, కంపెనీ నుంచి వచ్చే వ్యర్థ నీరు భూగర్భంలోకి వదల కూడదని,కంపెనీలో పనిచేసే కార్మికుల ఆరోగ్యాన్ని సంరక్షించాలని కోరుతూ సోమవారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బయో డీజిల్ యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.గాలయ్య,కలకొండ సంజీవ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, చిలువేరు అంజయ్య, నాయకులు సూరపల్లి జనార్దన్,గడ్డం యాదగిరి సింగపంగ రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సోమవారం హైదరాబాదు ఎమ్మెల్సీ కవితనివాసంలో పోచంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కలిసి రాట్నం బహూకరించారు. శాసనమండలిలో చేనేత కార్మికులసమస్యలపై గళం విప్పాలని కోరారు. చేనేత కార్మికుల కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు చింతకింది కిరణ్, మంగళపల్లి శ్రీహరి, కటికం శ్యామ్, సిద్దుల ప్రభాకర్ పాల్గొన్నారు.

నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహయాదవ్ ఇటీవల నూతన వాహనాన్ని కొనుగోలు చేశారు. ఆ వాహనాన్ని సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు.ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్‌లో ది ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా ది ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం 5 గుంటలు (605 గజాలు) ప్రభుత్వ స్థలమును కేటాయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన సమావేశానికి రాంరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో విలేకర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.కొంతమంది కావాలని చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి మాట్లా డుతూ వర్కింగ్ జర్నలిస్టు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐజేయూ యూని యన్ ఆధ్వర్యంలో కొన్ని దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాల ఫలితంగా అక్రిడేషన్ కార్డులు, జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు,కొంతమందికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు.ప్రస్తుతం హెల్త్ కార్డులు ఒక నిమ్స్ ఆస్పత్రిలో తప్ప మరెక్కడ పనిచేయడం లేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు గౌరవ వేతనం, పింఛన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చి, ఫ్రీ బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల వాహనాలకు టోల్ ప్లాజా ల వద్ద టోల్ మినహాయింపు ఇవ్వాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు, క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ది ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దోనూరు జగన్‌రెడ్డి,కరంటోతు లింగానాయక్,బొమ్మ మల్లేష్,ఎర్రసాని సతీష్, పల్లపు కృష్ణ,ఊదరి స్వామినాథం,ఆరుట్ల లింగస్వామి,కొండమడుగు శ్రావణ్‌కుమార్, అంజద్ అలీ,సుర్వి కిరణ్,తోనేశ్వర్,అరిగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

మిర్యాలగూడకు తరలిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-నకిరేకల్



మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జరిగిన సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభకు నకిరేకల్ నియోజకవర్గం నుండి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ వాహనాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు బహురోజు ఇందిర, చెన్నబోయిన నాగమణి, సాకుంట్ల నర్సింహ, వంటెపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-నాంపల్లి



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిప్పని ఎల్లారెడ్డి ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నాంపల్లి మాజీ జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పానగంటి వెంకటయ్య, ఎదుళ్ల రాములు, గాదేపాక రమేష్, ఈద శేఖర్, కోరే యాదయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఖాదర్ పాషా, నాంపల్లి బిక్షం, శ్రీను, పన్నాల చిన మల్లయ్య, పంగ కొండయ్య, నాంపల్లి హనుమంతు, కోరే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభల దృశ్యమాలిక









సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మహాసభల తీర్మానిలివే..

నవతెలంగాణ-సూర్యాపేట

నవంబర్ 29, 30, డిసెంబర్ ఒకట తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా తిరిగి మల్లు నాగార్జున్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన మహాసభల్లో చేసిన తీర్మానాలను వెల్లడించారు.

తీర్మానాలు ఇవే..

సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా 17 తీర్మానాలు ప్రవేశపెట్టగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

1. జిల్లా సమగ్రాభివద్ధికి చర్యలు చేపట్టాలి.
2. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి. రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి. రైతు భరోసానిధులు విడుదల చేయాలి.
3. వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఏడాదికి 12000 వెంటనే ఇవ్వాలి. పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలి.
4. కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి.
5. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు అరికట్టాలి.
6. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.
7. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి.
8. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి.
9. ప్రజలందరికీ విద్యవైద్యం ఉచితంగా అందించాలి.
10. ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి. మహాలక్ష్మి పథకం వల్ల ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలి. కార్మికులపై వేధింపులు ఆపాలి.
11. గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి. గొర్రెల కాపరులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి.
12. వికలాంగులకు ప్రభుత్వం ఇస్తామన్న పింఛన్ 6000లు వెంటనే అమలు చేయాలి.
13. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలి.
14. దళితులపై దాడులు అరికట్టాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. దళితుల సమగ్ర అభివద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి.
15. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.
16. ప్రయివేట్ టీచర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి.
17. జిల్లాలో గిరిజన సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ ఏర్పాటు చేయాలి.

మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఈనెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని చిమిర్యాల గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచార నిర్వహించారు. నెల నెల జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్మికులు, పత్తికి గిట్టుబాటు ధర రాక వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పుట్టిన పెట్టుబడులు వెళ్లక ఇబ్బందులు పడుతున్నామని సన్న, చిన్నకారు రైతులు, పెన్షన్లు రాక ఇబ్బందులు పడుతున్నామని వికలాంగులు,వృద్ధులు, ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నామని పేదలు సీపీఐ(ఎం) ప్రచార బృందం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో అన్ని వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమా ండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లెపల్లి లలిత, మండల కమిటీ సభ్యులు సురవి కృష్ణమూర్తి,గ్రామ కమిటీ కన్వీనర్ దవుల జంగయ్య,శాఖ కార్యదర్శి సురువి కిరణ్, ఆరుట్ల రాజు, సురుకంటి కృష్ణారెడ్డి, మల్లేపల్లి దుర్గారెడ్డి, ఏకసాని కృష్ణ, వంగూరు చంద్రయ్య, వంగూరు పరమేశ్, కేశాని మల్లయ్య, కేశానీ గాలయ్య, సుర్కంటి కృష్ణారెడ్డి, సుర్వి మహేందర్, ఉప్పల లింగస్వామి, ముప్పిడి జగదీష్ పాల్గొన్నారు.

సంగం డెయిరీ ఎదుట అందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, డెయిరీ నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ వద్ద ఉన్న సంగం డెయిరీ ఎదుట స్థానికులు సోమవారం ఆందోళనకు దిగారు. ఉమ్మడి తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు వెయ్యి మంది డెయిరీ వద్దకు చేరుకోని యాజమాన్యం తీరుపట్ల నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. గతంలో ఉన్న వీటీ డెయిరీని సంగం డెయిరీగా మార్పు చేసిన సందర్భంలో స్థానిక నాయకులతో చర్చించిన యాజమాన్యం స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం కాలయాపన చేస్తూ స్థానికులను కాదని వారికి సంబంధించిన, స్థానికేతరులను డెయిరీలో ఏర్పాటు చేసుకోని నిర్లక్ష్య ధోరణి అవలంభించడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సామ్యాతండాలోని ఈటీపీ ప్లాంట్‌ను తొలగించాలని, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులుబ కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని కుదరని సందర్భంలో డెయిరీని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కోదాడ- జడ్చర్ల ప్రధాన రహదారిపై 2గంటల పాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్ అంతరాయం నెలకొంది. రూరల్ సీఐ వీరబాబు సంఘటన స్థలానికి చేరుకోని సముదాయించినప్పటికీ ఆందోళన విరమించకపోవడతో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హామీ మేరకు ఆందోళన విరమించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఇంధన వనరుల వినియోగం పైన సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్‌పిహెచ్‌ఎస్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి మహియా ప్రథమ ప్రతిభ కనబరచాగా, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థి కే. లలిత ద్వితీయ ప్రతిభ కనబరచగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల చెందినటువంటి వేణుగోపాల్ తృతీయ ప్రతిభలు కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచి నటువంటి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరావు నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, యాదయ్య, గణేష్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని డీఎం కుంట గ్రామానికి చెందిన ఏకుల ప్రసాద్ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడిపోయి కాలుకు తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం బాధితుడు ప్రసాద్ నివాసం నందు ప్రసాదుకు రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కొండమల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, కాంగ్రెస్ నాయకులు జితేందర్ యాదవ్, భానుచందర్, రమేష్, సతీష్, యాదగిరి, అంజి, రాజు ఉన్నారు.

జీతాలు ఇప్పించండి సారూ ..అప్పులు చేసి తిప్పలు పడుతున్నం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

8 నెలలుగా మాకు రావాల్సిన జీతాలు ఇప్పించండి.. అప్పులు చేసి తిప్పలు పడుతున్నామంటూ జీపీ కార్మికులు సోమవారం ఇన్‌చార్జి ఎంపీడీవో నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఆ సంఘం జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఎనిమిదినెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబపోషణకు అప్పులు చేసి తిప్పలు పడుతున్నారన్నారు.గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు జీతం పెంచి పనిభారం పెంచిందన్నారు. పెంచిన పని భారం తగ్గించాలని,మల్టీపర్పస్ విధానాన్ని సవరించాలని 24 రోజులు సమ్మె చేసామన్నారు.కొత్త ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తారన్న ఆశతో జీపీ కార్మికులు ఉన్నారన్నారు.ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీ ఏ ఒక్కడి నెరవేర్చలేదన్నారు. కనీసం నెలనెలా జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. ఎలక్ట్రీషన్ పని చేసే వారికి వాటర్ మెలకు సైకిల్, బ్యాటరీ ఇవ్వాలని, సేఫ్టీ మెథడ్స్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో భద్రగోని వెంకటయ్య,ఏర్పుల సైదులు,వీరస్వామి, సుఖ మారయ్య, మెగావత్ విజయ, బోడగాలయ్య,మంగమ్మ,జనగాం లక్ష్మమ్మ,రేవనపల్లి లచ్చయ్య,కోమా పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-భువనగిరి



డిసెంబర్ 1 నుంచి 9 తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేష్ చంద్ర,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి ప్రారంభించారు.104 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు.జిల్లా జె ఏ సి చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ ప్రసాద్ ,తెలంగాణ, గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఖదీర్ మహమ్మద్, యూనియన్ కార్యదర్శి శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్, పంచాయతీ కార్యవర్గ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, చైతన్య కృష్ణ ఉద్యోగులు సంఘం నాయకులు రక్త దానం శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు దిడ్డి బాలాజీ, సభ్యులు ఉపేందర్‌రావు, హమీద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసు కు వెళ్లడంతో ఐఎన్‌టీయుసీ కార్యకర్తలు ముందుండాలని ఆ సంఘం జాతీయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్రగాని నాగన్నగౌడ్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో ఐఎన్‌టీయుసీ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వాలు అధిక సంఖ్యలో చేర్పించాలని తెలిపారు. చౌటుప్పల్, నారా యణపురం మండలాల ఆధ్వర్యంలో నాగన్నగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయ రామచందర్, నాయకులు ఎస్‌కె బడేసాబ్, చామకూర రాజయ్య, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, చామట్ల శ్రీనివాస్, చెక్క నర్సింహా పాల్గొన్నారు.

ఐఐఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఐఐఐటి సాధించిన పవన్, శివాజీ, విద్యార్థులకు పాఠశాల తరుపున ఉచితంగా అందించిన లాప్టాప్‌లను మండల విద్యాధికారి తరిరాము చేతుల మీదగా సోమవారం ల్యాప్టాప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంఈఓ తరి రాము, ప్రిన్సిపాల్ మంగ్త భూక్యా, వైస్ ప్రిన్సిపాల్, మధుసూదన్, వార్డెన్ పరశురామ్, బోధన మరియు బోధనే సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బ్యాడ్మింటన్ టీం కోచ్‌గా రామకృష్ణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 4 నుంచి 7 వరకు ముంబై తానేలో జరిగే బాలబాలికల యునెక్స్ సన్‌రైజ్ మూడవ మిని నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్- 2024కి అండర్-11 తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్‌గా పట్టణానికి చెందిన మారబోయిన రామకృష్ణ ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి. ప్రశాంత్, పి.నవీన్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రామకృష్ణ అండర్-13 రాష్ట్ర కోచ్‌గా కూడా ఎంపికై పలు విజయాలను తెలంగాణ రాష్ట్రానికి అందించడం జరిగిందన్నారు. ఈసారి కూడా దేశంలోనే తెలంగాణ రాష్ట్ర టీంకు మంచి విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కోచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ పుల్లెంల గోపిచంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టీఆర్‌జీఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మెగావత్ మునినాయక్

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మెగావత్ ముని నాయక్ ఎన్నుకున్నారు. శనివారం హాలియా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో టిఆర్‌జిఎస్ మరియు ఎల్‌హెచ్‌పిఎస్ సంఘాల సంయుక్త సమావేశంలో టిఆర్‌జిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు పడుతున్న సమస్యలను టిఆర్జిఎస్ సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి పనిచేస్తాను అన్నారు నాకు నియోజకవర్గ స్థాయిలో పదవి కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పరిహారం అందించి ప్రాజెక్టును పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

తక్షణమే రైతులకు పరిహారం అందించడంతో పాటూ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. దామరచర్ల మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కొంద్రపోల్-కేశవాపురం ఎత్తిపోతల పథకాన్ని సోమవారం ఆయన అధికారులు, రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం అసంపూర్తిగా నిలచిపివడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా నష్ట పోయిన రైతులకు ఎందుకు నష్ట పరిహారం చెల్లించలేదని కాంట్రాక్టర్‌పై మండి పడ్డారు. వెంటనే రైతులకు పరిహారం చెల్లించడంతోపాటు, నిర్మాణ పనులను వేగంగా కొనసాగిస్తూ సంవత్సరంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లుల విషయంలో ఏదైనా ఆలస్యం అవుతే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడతానని చెప్పారు, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆపకూడదని అన్నారు. ప్రాజెక్టు ఎంత వరకు పూర్తయింది, ఇంకా ఎంత వరకు కావాల్సి ఉందో పూర్తి వివరాలు తనకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైశాలిని సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దామరచర్ల

రాష్ట్ర ఖోఖో జూనియర్స్ కెప్టెన్‌గా ఎంపికైన దామరచర్ల గ్రామానికి చెందిన నూకల వైశాలిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ అలీగఢ్ల జరిగిన టోర్నమెంట్లో ఈమె అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర ఖోఖో జూనియర్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూకల వైశాలి ముందు ముందు జాతీయ స్థాయిలో ఆడి మిర్యాలగూడ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు క్రీడల్లో చదువుల్లో రాణించాలని వైశాలి లాంటి క్రీడాకారులకు నా నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-పలిగొండ రూరల్

మండలంలోని ఎం తుర్కపెల్లికి చెందిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కల్గిన వ్యక్తి మాసంపల్లి పరుశరాములు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారికి పార్టీ సభ్యత్వ బీమా నుండి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మృతుని కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నిరంజన్‌రెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, బెల్లి నర్సింహా, సళ్ల ఐలయ్య, వెల్మకన్నె వెంకటేష్,ఉప్పుల స్వామీ, లింగయ్య, నవీన్, వెంకటేష్, కన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 64 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీఅధికారి 10, శిశుసంక్షేమ 5, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, ఇఇ ఇరిగేషన్, వైద్య ఆరోగ్య మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీస్ నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణఅధికారి శోభారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్‌ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కెనాల్ పనులను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సర్వీసు రోడ్డు పక్కన నిర్మిస్తున్న కెనాల్ పనులను సోమవారం హైవే అథారిటీ అధికారులు భీమ్‌సేం చౌదరి, ప్రాజెక్టు మేనేజర్ సంజీవ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడారు. వర్షాకాలంలో వచ్చే వరదనీటి సమస్య పరిష్కారం దిశగా తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, ఇరిగేషన్ డీఈ రాజవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగుదాల రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ బండమీది మల్లేశ్, సుర్వి నర్సింహా పాల్గొన్నారు.

'కాలుష్య నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి'

నవతెలంగాణ-నాంపల్లి

ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణ కోసం బాధ్యతగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తరుణ్ అన్నారు. సోమవారం జాతీయ గాలి కాలుష్య దినోత్సవ సందర్భంగా నాంపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలతో పాటుగా వివిధ గ్రామాలలోని పాఠశాలలను సందర్శించి కాలుష్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. పెద్దాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలని సందర్శించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా వంట గదులను పరిశీలించి ఆహారంలో ఎలాంటి కల్తీ జరగకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఏకనాథం, సూపర్వైజర్ అంజలి, మండలంలోని పల్లె దవాఖానాల ఎంఎల్ హెచ్ పి లు కళ్యాణి, దువ్వ నవీన్, ప్రణయ్, సంతోష, ప్రశాంతి, తస్లీమా, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాపురం నుండి నేరళ్ళపల్లికి బీటీ రోడ్డు నిర్మించాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రం నుండి చండూరు వెళ్లే మార్గంలో పెద్దాపురం గ్రామ శివారు నుండి నేరళ్లపల్లి గ్రామం వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని పెద్దాపురం, రాయికుంటతండా, రాందాస్‌తండా, బండ్లగూడ, నేరెళ్లపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ గ్రామాల రైతులు తమ వ్యవసాయ పొలాలకు సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో అయితే అసలు నడవడానికి వీలు లేకుండా ఈ రోడ్డు ఉంటుందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు ను బీటీ రోడ్డుగా మార్చడం వలన ఈ గ్రామాలకు చెందిన రైతుల వందల ఎకరాల భూమికి ఈ దారి ఎంతగానో ఉపయోగపడుతుంది చెబుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం నేరళ్లపల్లి గ్రామ ప్రజలు నాంపల్లి మండల కేంద్రానికి రావాలంటే నరసిం హులగూడెం, రాందాస్ తాండ, పెద్దాపురం గ్రామాల ద్వారా 12 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉన్నది. పెద్దాపురం నుండి నేరళ్లపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించినట్లయితే నేరెళ్లపల్లి నుండి నాంపల్లికి కేవలం 6 కిలోమీటర్లు మాత్రమే దూరం అవుతుంది. నేరళ్ళపల్లి గ్రామానికి నాంపల్లి మండల కేంద్రం ఆరు కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇక్కడి రైతులు, ఆయా గ్రామాల ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి వారి సౌకర్యార్థం ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చడానికి నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | డిసెంబర్ 03, 2024 | www.navatelangana.com

యాదయ్యకు రూ. 50వేల ఆర్థికసాయం అందజేసిన వెదిరే బ్రదర్స్

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన పగిళ్ల యాదయ్యకు హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో మోకాలు శస్త్రచికిత్స జరగడంతో సోమవారం వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మేఘారెడ్డి, దేవాలయచైర్మెన్ వెదిరే విజేందర్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి బాధితునికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.పుట్టిన ఊరులో ఎంతోమంది కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో పాఠశాల అభివృద్ధి కృషి చేస్తున్న వెదిరే బ్రదర్స్‌కు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



రాష్ట్రస్థాయి కరాటే పోటీలో బంగారు, వెండి పతకాలు సాధించిన గీతా విద్యార్థులు

నవతెలంగాణ-చండూరు



ఇటీవల ఏల్ నగర్ లోని కేకే గార్డెన్‌లో నిర్వహించిన సన్ పవర్ వారి 23వ రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024 లో భాగంగా స్థానిక గీతా విద్యాలయం చండూరు నుండి వివిధ కేటగిరీలలో 5 గురు విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించారు. కతా విభాగం లో మోక్షలక్ష్మి 7వ తరగతి అభిరామ్, మణిదీప్, అనుదీప్ 4వ తరగతి వీరు బంగారు సాయిప్రణయ్ 4వ వెండి పథకాలు సాధించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నర్సింహాచారి విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో రాణించి సర్వతోముఖభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కారింగు రవి, విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని భూ నిర్వాసితుల ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

మూడు పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములు మున్సిపాలిటీలోని హెచ్ఎండీఏ పరిధిలోని ప్లాట్లను జాతీయ రహదారి కోసం తీసుకోవడం చట్టవిరుద్ధంగా ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు మార్చితే మున్సిపాలిటీలు విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, నష్టపరిహారం తగ్గుతుందని తెలుపుతూ వెంటనే ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్‌చేస్తూ సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు భూ నిర్వాసితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతుసంఘం రాష్ట్ర నాయకులు



బుర్గు కృష్ణారెడ్డి మాట్లాడారు. ఇప్పటికే చౌటుప్పల్ ప్రాంత రైతులు జాతీయ రహదారికి, విద్యుత్తు లైన్లు, నీటి కాల్వల కోసం భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడున్న కాస్త భూమిని కోల్పోతే రైతుల జీవనోపాధి కోల్పోయి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహ, రైతుసంఘం మండల నాయకులు చీరిక సంజీవరెడ్డి, భూ నిర్వాసితులు జాల వెంకటేశం, సందగల్ల మల్లేశ్‌గౌడ్, బద్దం రమేశ్, దబ్బటి రాములు, ఏనుగు ప్రతాప్‌రెడ్డి, నర్సింహ, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఒలంపిక్ క్రీడలలో మెడల్స్ సాధించే దిశగా సీఎం క్రీడా కప్ పోటీలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్గొండ ప్రాంతీయ ప్రతినిధి

ఒలంపిక్ క్రీడలలో మెడల్స్ సాధించే దిశగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలలో భాగంగా ఈనెల 7, 8వ తేదీలలో గ్రామాలలో పోటీలు నిర్వహించడం



జరుగుతుందని, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్, సీనియర్ ఆటగాడు కమిటీలో సభ్యులుగా ఉంటారన్నారు.అనంతరం మండలస్థాయికి వచ్చిన క్రీడాకారులతో ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పోటీలు ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్ గా, తహసిల్దార్, ఎంఈఓ, స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారని చెప్పారు. మండల స్థాయి క్రీడా పోటీల అనంతరం జిల్లా స్థాయిలో ఈ నెల 16 నుండి 21 వరకు 5 రోజులపాటు సీఎం క్రీడాకప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కమిటీలో కలెక్టర్ అధ్యక్షతన,ఎస్పీ వైస్‌చైర్మెన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కోవైస్ చైర్మెన్‌గా ఉంటారని, స్పెషల్ ఆఫీసర్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డిఈఓ, జీఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, ఎస్జీఎఫ్ డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, డీపీఆర్ఓ, సీఈవో,డీఐఓ ఆధ్వర్యంలో ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు.అన్నిస్థాయిలో క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రత్యేకించి పోటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ముఖ్యంగా 2028 లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌లో రాష్ట్రం నుండి మెడల్స్ సాధించే దిశగా క్రీడాకారులను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,జిల్లా నూతన స్పోర్ట్స్ అధికారి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి : ఏపీడీ

నవతెలంగాణ-కట్టంగూర్

డిసెంబర్ 2బీ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ పీడీ నవీన్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఉపాధిహామీ చట్టంపై నిర్వహించిన 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూలీలకు పనులు అడిగిన వెంటనే కల్పించాలన్నారు. మండలంలో ఉపాధి హామీ చట్టం ద్వారా 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై ప్రజా వేదిక నిర్వహిం చినట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికను చదివి విని పించారు.మండలంలో మొత్తం రూ.5,93.13,213 కోట్లు



ఖర్చు చేయగా కూలీలకు రూ.5,65,60,157, సామాగ్రికి రూ.27,58,056 చెల్లించినట్లు అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీలో ఉపాధి సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ.24,562 లను రికవరీ చేయాలని అధికారులను పీడీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీలు యామినిరెడ్డి, నర్సింహారావు, డీవీకి వేణుగోపాల్‌రావు, ఫసియోద్దీన్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్, ఏవీఓ గౌతమి, ఏఈలు జమీల్, నవీన్, ఏపీఓ కడెం రాంమోహన్, పంచాయతీకార్యదర్శులు, ఉపాదిసిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు ఎల్లయ్య మృతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు నల్లగొండ పెద్ద ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన మృతదేహంపై సీపీఐ(ఎం) నాయకులు ఎర్రజెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ పెద్ద ఎల్లయ్య మృతి చాలా బాధాకరమన్నారు. పార్టీ, వ్యవసాయ కార్మికుల ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, సాబాదు భిక్షంరెడ్డి, జిల్లా ఉపేందర్, జిల్లా శ్రీరాములు, గంట అంజయ్య, రాములు పాల్గొన్నారు.

నకిరేకల్ ఏడీఏగా హరిత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా హరిత సోమవారం బాధ్యతలు చేపట్టారు.హరిత హైదరాబాద్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం నుండి బదిలీపై నకిరేకల్‌కు వచ్చారు.

శ్రీనివాస్‌రెడ్డికి చిరుమర్తి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్, తెలంగాణ భవన్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ఆత్మీయ సన్మాన సభకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు.



నార్మాక్స్‌లో అవకతవకల పై సీబీఐ విచారణకు సిద్ధం

- మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నార్మాక్స్ సంస్థను రూ.45 కోట్ల నష్టం చేశానని తనపై చైర్మెన్ ఆరోపిస్తున్నారని ఉద్యోగుల పదోన్నతిలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు సరైనవి కావు దీనిపై సీబీఐ విచారణకు సిద్ధం అని నార్మాక్స్ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎన్నికల పెట్టేందుకు తమ పాలకవర్గాన్ని రద్దు చేసిందన్నారు.సంస్థ నష్టాల్లో ఉందని గత చైర్మెన్ హోదాలోనో జనరల్ బాడీ సమావేశంలో తాను ప్రకటించానన్నారు నష్టాల్లో ఉన్న పాలకవర్గాన్ని ఎలా కొనసాగిస్తున్నారని దీనిపై డీసీఓ చెప్పాలన్నారు.కరీంనగర్ డెయిరీలో కిలో వెన్నను రూ.385 కు విక్రయించగా నార్మల్ డైరీ కేవలం రూ. 340 మాత్రమే ఎందుకు విక్రయించారో చెప్పాలన్నారు. దీనికి ప్రస్తుత చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి వివరణ ఇవ్వాల్సింది పోయి బురద జల్లుతున్నారని ఆరోపించడం సబబు కాదన్నారు .తన పదవిని రద్దు చేసినందుకు హైకోర్టు వెళ్లి స్టే తీసుకొని పాల వర్గాన్ని కొనసాగించామని కోర్టులో కేసు నడుస్తుంటే ఎన్నికలు ఎలా పెట్టారో డీసీఓ చెప్పాలన్నారు .గతంలోనే నార్మల్ సంస్థ రూ. 50 కోట్ల నష్టం ఉందని జనరల్ బాడీలో ప్రకటించానని ఎందుకు సంస్థను కొనసాగిస్తున్నారో చెప్పాలన్నారు.23 ఏళ్లగా విధుల్లో ఉన్న 200 మంది ఉద్యోగులకు ఒక్కపైసా తీసుకోకుండా పదోన్నతులు కల్పించామని 235 మంది ఉద్యోగులకు పర్మినెంట్ చేశామని వివరించారు. ప్రస్తుతం కేవలం 40 వేల లీటర్లు మాత్రమే విక్రయాలు సాగుతున్నాయని ఇలా కొనసాగిస్తే సంస్థ లాభాల్లోకి ఎలా వస్తుందని చైర్మెన్ ను ప్రశ్నించారు.నాకంటే లీటర్ ఎక్కువ పాలను విక్రయించి చూపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాపట్ల నరహరి, మారెడ్డి కొండల్ రెడ్డి ,సందిల భాస్కర్‌గౌడ్,పాండవుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీవీబీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాధికారిని కోరిన ఎమ్మెల్యే సామేలు
- నవతెలంగాణ వార్తా కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-శాలిగౌరారం

ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన విద్యాలయాలు కాస్త వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల విద్యార్థిలోకానికి ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.సోమవారం శాలిగౌరారం కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కేసీఆర్ తొత్తుగా మారి ప్రవీణ్‌కుమార్ కుట్ర చేస్తున్నాడన్నారు.తనకు నచ్చిన వాళ్ళకే గురుకులాల్లో కొలువులు ఇప్పించి,ఆ ముసుగులో లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేసిండని ఆరోపించారు.పదవిలో ఉన్నన్ని రోజులు కేసీఆర్‌కు తొత్తుగా మారాడన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పిల్లలే గురుకుల విద్యాలయాల్లో చదువుతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు.అనతి కాలంలోనే విద్యార్థుల కు కాస్మోటిక్ చార్జీలు పెంచి తమ ప్రభుత్వం విద్యార్థి లోకానికి అండగా ఉందన్నారు.అనంతరం కేజీబీవీలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం తనిఖీ చేసిన సందర్భంగా 300 మంది విద్యార్థులు ఉండే పాఠశాలలో డ్రయినేజీ, టాయిలెట్స్,వాటర్ సింక్ మొదలగునవి అపరిశుభ్రంగా ఉండడంతో ప్రిన్సిపాల్ ఉమాదేవిని



ప్రశ్నించారు.ఆమె సరైన సమాధానం చెప్పలేదు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కేజీబీవికి కేటాయించిన రూ.16 లక్షల నిధులను ఉపయోగించడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పాఠశాలలో అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు తరచుగా రోగాల బారిన పడుతున్నారన్నారు.ఆమె పరిష్కరించలేనందున, వ్యవహార శైలి కరెక్ట్‌గా లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రిన్సిపల్ ఉమాదేవి ని తక్షణమే సస్పెండ్ చేయాలని సంబంధిత జిల్లా విద్యాధికారికి ఫోన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సత్యనారాయణ, తహసీల్దార్ పి.యాదగిరి, మండల విద్యాధికారి ఎం. సైదులు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల అధ్యక్షులు కందాల సమరంరెడ్డి,గూని వెంకటయ్య,బండపల్లి కొమరయ్య,నోములజనార్దన్, చింత ధనుంజయ,వడ్ల కొండ పరమేష్,బోడ అరుణ్ కుమార్,నరిగే నర్సింహ, బండారు మల్లయ్య,వేముల గోపినాథ్,భూపతి అంజయ్య, పుల్లూరి దేవేందర్, మాధగోని అంజయ్య, తోటకూరి పరశురాం, బొడ్డు నగేష్, కర్నాటి కృష్ణ,బంటు బీరప్ప పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి మృతికి కారణమైన వారినికఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ లో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి గగులోత్ తిరుమలేష్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ , బానోత్ వినోద్ కుమార్ లు అన్నారు. సోమవారం ప్రజావానిలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. వసతి గృహాలలో వార్డెను లు స్థానికంగా ఉండకపోవడం , విద్యార్థుల పట్ల పర్యవేక్షణ కొరవడిందన్నారు. వార్డెన్ లు సిబ్బంది బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. హాస్టల్లో పని చేసే ట్యూటర్ తన సొంత వ్యవసాయ పనులకు విద్యార్థులను ఎలా తీసుకువెళ్తారని వారు ప్రశ్నించారు. ట్యూటర్ బత్తిని వీరబాబు వ్యవసాయ బావిలోనే విద్యార్థి మృతి చెందాడన్నారు.హాస్టల్లో ఉండి చదువుకోవాల్సిన విద్యార్థులు బయటకు ఎలా వెళ్లారని వార్డెన్ నిర్లక్ష్యం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ మరణానికి వార్డెన్ బాధ్యత వహించాలని ఉన్నతాధికారులు వార్డెన్ సస్పెండ్ చేయాలని, ట్యూటర్ని కఠినంగా శిక్షించాలని , విద్యార్థి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్ పాల్గొన్నారు.

తీవ్ర ఇబ్బందుల్లో.. గురుకులాల విద్యార్థులు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర పిలుపుతో సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలను బి ఆర్ ఎస్ వి రాష్ట్ర బృందంతో ఆమె కలిసి సందర్శించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణలో అన్ని రంగుల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు. వందలాది గురుకుల పాఠశాలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విద్య విలువలు అందించారన్నారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలను గుడిలాగా తీర్చిదిద్దారని వాటిని స్మశాన వాటికగా మార్చకండని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి సిగ వెంకటేష్ గౌడ్, జిల్లా బి.ఆర్.ఎస్.వి కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి నాయకులు నవీన్ కుమార్,నెమ్మాది శ్రావణ్ కుమార్, బానోత్ సురేష్,గుండాల సందీప్,పల్లెవంగు నాగరాజు, రమావత్ అశోక్,వాడపల్లి సందీప్, వేల్పుకొండ రామకృష్ణ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) బహిరంగ సభకు బయల్దేరిన ద్విచక్ర వాహన ర్యాలీ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న బహిరంగ సభకు నల్గొండ పట్టణం నుండి ద్విచక్ర వాహన ర్యాలీ ద్వారా బయల్దేరి వెళ్లారు.సుభాష్ విగ్రహం నుండి గొల్లగూడెం- పెద్దబండ- కలెక్టరేట్ మీదుగా మిర్యాలగూడ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4 వ తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎన్ఎస్పీ గ్రౌండ్‌లో జరుగుతుందన్నారు.3,4వ తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్‌లో కార్మిక ప్రజా రైతు



వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై చేయాల్సిన పోరాటాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు.బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనివీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నర్సింహ, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, మారగొని నగేష్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కందుల అశోక్, కార్తీక్, శేఖర్,ఆవులగిరి, సోమయ్య పాల్గొన్నారు.

జీవో 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

- నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా
- వీఆర్ఏ జేఏసీ జిల్లా నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ ప్రాంతీయ ప్రతినిధి



జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల సంఘం జేఏసీ జిల్లా నాయకులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 ఏండ్ల పూర్తయిన వీఆర్ఏల కుటుంబాలవారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.వీఆర్ఏలంతా దళిత గిరిజన పేద వర్గాలని తరతరాలుగా ఈ వ్యవస్థలో ఉన్నారన్నారు. అనేకమంది పీజీలు డిగ్రీలు పూర్తి చేసి ఇప్పటికే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.వీఆర్ఏలు తమ పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్‌రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలైందన్నారు.వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ఒక కమిటీని వేసిన ప్రభుత్వం 8 నెలలు గడిచినా అతీగతీ లేదని విమర్శించారు.61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాల వారసులు ఎంతో ఆశతో 16 నెలలుగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కె.నగేష్‌కుమార్, జిల్లా నాయకులు ఎస్‌కె జానీ, మహమూద్, శంకరయ్య, సుధాకర్, మట్టయ్య, రవి, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవొద్దు

నవతెలంగాణ-నల్గొండు ప్రాంతీయ ప్రతినిధి

ఫిర్యాదుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.ఈ ప్రజావాణిలో (66) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారన్నారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు.ందులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు, భూములకు సంబంధించిన అంశాలు ,తదితర ఫిర్యాదులు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్ఓ అమరేందర్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న టీఎస్‌యూటీఎఫ్

- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కెర్ల యాదయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరంగా పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కెర్ల యాదయ్య తెలిపారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలో ఆ సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో ఆయన మాట్లాడారు. వృత్తి నిబద్ధతతో, అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.పెండింగ్‌లోని నాలుగు డీఏలను విడుదలచేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మధ్యాహ్న భోజన



బిల్లులు విడుదలచేయాలని, 317 జీఓ సమస్యలను పరిష్కరించాలని, పీఆర్‌సీని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి మమత, అధికారిగా జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి వ్యవహరించారు. అనంతరం మండల నూతనకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కంబళ్లపల్లి శ్రీను, ప్రధానకార్యదర్శి సిద్ధగోని పరమేశం, ఉపాధ్యక్షులుగా పి.సునంద, పి.విజయ్‌ప్రతాప్, కోశాధికారిగా ఖాజాషరీఫ్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్‌గా జగన్, తెలంగాణ కన్వీనర్‌గా వి.నరేశ్, జిల్లా మహాసభ ప్రతినిధులుగా వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మట్టయ్య ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఉపాధ్యాయులు జగన్, నాగభూషణం, వెంకటేశ్వర్లు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఆర్థికసాయం చేసిన మంత్రి కేవీఆర్



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన గుండె యుగంధర్, వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి శశి ప్రకాష్, గుండ్రాంపల్లి కి చెందిన రుద్రారపు కావేరిలకు ఎంబీబీఎస్‌లో సీట్ వచ్చింది. ఇద్దరు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సోమవారం హైదరాబాదులోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన నివాసంలో కలిసి మంత్రికి ఆర్థిక పరిస్థితుల గురించి తెలపగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్క విద్యార్థికి రూ.65 వేల రూపాయలు వారు చదువుతున్న కాలేజీ అకౌంట్స్‌కు జమ చేశారు.ఐదేండ్లకుగాను వైద్య, విద్య ఖర్చు తాను భరిస్తానని వారికి మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, బండ గిరిజ, అంజయ్య, చెరుకు సైదులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల ఒకటవ తేదీ నుంచి 9 తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేశ్‌చంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి ప్రారంభించారు.104 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు.జేఏసీ జిల్లా చైర్మెన్ ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్‌ప్రసాద్,తెలంగాణ,గెజిటెడ్‌ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఖదీర్‌మహమ్మద్, యూనియన్ కార్యదర్శి శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్, పంచాయతీ కార్యవర్గ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, చైతన్యకృష్ణ ఉద్యోగులు, సంఘం నాయకులు రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షాలతో అన్నదాతల ఆందోళన

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఆరు కాలం చెమటోడ్చి ధాన్యం పంటలు పండించిన రైతులకు నోటి కాడికి వచ్చేసరికి తుఫాన్ ప్రభావం ముప్పు తప్పడం లేదు. ప్రతి ఏడాది పంటలు చేతికొచ్చే ముందు నవంబర్ డిసెంబర్ నెలలో అకాల వర్షాలు పడడంతో కల్లాలలో ఆరబోసిన ధాన్యాన్ని తడవకుండా రైతులు పట్టాలు కప్పుకొని పంటలను కాపాడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఆరబెట్టుకుని విక్రయించుకునే సమయంలో అకాల వర్షం పడడంతో రైతులు హైరాన పడుతున్నారు. తుఫాను ప్రభావంతో గత 4 రోజుల నుండి వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని మబ్బులు కమ్మడంతో రైతుల్లో ఆలజడి ప్రారంభమైంది. ముందస్తుగా వేసిన వరి పంటలు యంత్రాలతోకోసుకొని రైతులు మార్పిడి చేసుకుంటున్నారు. కొంత ధాన్యం పొలాల్లో కోతకు వచ్చి కోయకుండ ఉన్నాయి. దీంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ వున్న ధాన్యం వర్షానికి తడవకుండా ఉండడానికి పట్టాలు కప్పేందుకు రైతుల తలప్రాణం తోకకు వస్తుంది. ధాన్యానికి సరిపడా పట్టాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఎలాంటి టార్పాలిన్లు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు సొంతంగా ఇంటి నుంచి పట్టాలు తీసుకొని వచ్చి ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకముందే కాంటాలు వేసి ఎగుమతి చేయాలని రైతులు కోరుతున్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యార్థులకు ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా కార్పొరేట్ పాఠశాలలో విద్యను అందిస్తుందని చెప్పారు. కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీ బకాయిలను గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా బకాయిలో ఉంచింది, పాఠశాల, కళాశాల యాజమాన్యాలకు ఇవ్వాల్సిన బకాయిలను విడుదల కావట్లేదని మీరు ఫీజు చెల్లించాలని విద్యార్థులను వారి తల్లితండ్రులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలో ఉన్న ట్యూషన్ ఫీలను తక్షణమే విడుదల చేయాలన్నారు. లేని యెడల విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఐక్యం చేసే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినేపల్లి వినయ్, నాయకులు అనిల్, శ్రీను, వంశీ, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య ఆరోపించారు.సోమవారం నకిరేకల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజులపాటు బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు యానాల శంకర్‌రెడ్డి, చినెని జాని, అయితగోని హరిత, గోలి ప్రభాకర్, మధుకర్‌రెడ్డి, అంజయ్య, గుడిగుంట్ల సాయన్న, కొండేటి శ్రీను , కొరివి శంకర్, పొట్టపల్లి నర్సింహ, రాచకొండ గోపి, శ్రీను, పల్లపు దుర్గయ్య, పబ్బు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మెన్ నూకల రఘునందన్‌రెడ్డి అయ్యప్ప స్వాములు నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, వంటెపాకనక్షత్, చెనగాని రాజశేఖర్‌గౌడ్, సాయి పరుశరాం, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, హర్షవర్ధన్, పవన్ పాల్గొన్నారు.

దేవాదాయ, ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ, దేవాదాయ భూములను అన్యాక్రాంతం కాకుండా వెంటనే సరిహద్దులు నిర్ణయించి వాటిని పరిరక్షించాలని కోరుతూ ఆ గ్రామస్తులు తహసీల్దార్ కృష్ణానాయక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో చేకూరి గణేష్ మాదిగ, ఏర్పుల రాకేష్ మాదిగ,మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ మండల కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల మండలం నూతన కమిటీలను సోమవారం ఎంపిక చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు, మండల ఇంచార్జి ఆడెపు నాగార్జున మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎంఎస్పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు హాజరై మాట్లాడారు. మండల నూతన కమిటీఅధ్యక్షులు జిల్లా పవన్ మాదిగ, ఉపాధ్యక్షులు చాట్ల శ్రీను మాదిగ, కార్యదర్శి పంగ పరమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఊరె ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ మండల నూతనఅధ్యక్షుడు కుక్కముడి ముత్యాలు మాదిగ, అధికార ప్రతినిధి తరి వెంకన్న మాదిగ,ప్రధాన కార్యదర్శి తరి ఏసు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తాడి ఏడుకొండలు మాదిగ,బుడిగపాక సత్యనారాయణ, బుడుగపాక వెంకన్న,ఈగల ఈదయ్య, మల్లెపల్లి నరేందర్ మాదిగ,ఆడెపు సైదులు మాదిగ పాల్గొన్నారు.

కేజీబీవీ మాడుగులపల్లిలో ఉద్యోగ అవకాశం

నవతెలంగాణ-మాడుగులపల్లి

కేజీబీవీ మాడుగులపల్లి, మిర్యాలగూడ శ్రీనివాస్‌నగర్‌లో బాటని సబ్జెక్టు బోధించుటకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని కేజీబీవీ మాడుగులపల్లి ఎస్ఓ సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం విధులు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. రెండు రోజుల గడువులో దరఖాస్తులను కేజీబీవీ మాడుగులపల్లిలో సమర్పించాలని కోరారు.

దొంగతనాల కేసులలో ఉన్న నిందితుడు అరెస్టు , రిమాండ్

డీఎస్పీ కె.శివరాంరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



దొంగతనాల కేసులలో నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి పేర్కొన్నారు. నల్గొండ 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణంలో పరిశోధనలో భాగంగా డిసెంబర్ ఒకటిన సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న పోలిశెట్టి కార్తిక్ నుద్యూక్ బైక్‌ను ఆపి డాక్యుమెంట్స్ అడుగగా అనుమానాస్పదంగా సమాధానాలు చెప్తూ ఉండడంతో, అదుపులోకి తీసుకుని విచారించగా మాధవనగర్ నల్లగొండకు చెందిన ఇతను అట్టి మోటార్ సైకిల్‌ను పంజగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనం చేసినట్లు ఒప్పుకుని, అదే విధంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మునుగోడురోడ్డులో సాయిబాబా గుడిలో దొంగతనం చేసిన విషయం కూడా ఒప్పుకున్నాడు. అతని నుండి వెండి చైన్, వెండి బిళ్ళను అతని నుండి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ఇతను గతంలో నల్గొండ వన్ టౌన్, టూ టౌన్, సంగారెడ్డి, గుంటూర్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో (06) దొంగతనాలు చేసి అరెస్టయి బెయిల్‌పై బయకు వచ్చిన వెంటనే, జైలులో పరిచయమైన ధనావత్ తిరుపతితో కలిసి పంజగుట్ట పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక ఇంట్లో దొంగతనం, నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం,ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటో దొంగతనం, నార్కట్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం, హాలియా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం మొత్తం(8) చేశాడు.తేది 14.11.2024 రోజున ఫిర్యాదురాలైన మంచికంటి లక్ష్మమ్మ మునుగోడ్ రోడ్డు, ఈద్గా ఎదురుగా, నల్గొండ పట్టణం అక్టోబర్ 24. న రాత్రి సమయంలో తన ఇంటిలో ఉన్న సాయి బాబా గుడిలో గుర్తు తెలియని దొంగలు పడి గుడిలో ఉన్న ఒక తులం బరువు గల వెండిచైన్, రెండు తులాల బరువు గల వెండిలాకెట్, గుడిలోని హుండీ పగులకొట్టి అందులో ఉన్న సుమారు రూ.4వేలను దొంగిలించుకొని వెళ్లిపోయారు. అని దరఖాస్తు ఇవ్వగా నల్గొండ 1 వ పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ క్రైమ్ నెంబర్ 280/2024 విభాగం 331(4) , 305(a) బీఎన్ఎస్ (457, 380 IPC) లో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు. ఈ కేసును ఛేదించడంలో కృషిచేసిన పోలీసు అధికారులు ఎ.రాజశేఖర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, ఎస్ఐ యు .సురేష్, సిబ్బంది విష్ణు,షకీల్, దుర్గయ్య, సైదులును అభినందించారు.

వ్యాసరచన పోటీలు.. విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మాడుగులపల్లి

ప్రజాపాలన వజ్రోత్సవాల మొదటిరోజు సందర్భంగా సోమవారం మండల స్థాయిలో మండల విద్యాధికారి వెంకటమ్మ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడుగులపల్లిలో రెన్యువబుల్ ఎనర్జీ సోర్స్ అనే అంశంపై 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగామోత్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, జెడ్ పి హెచ్ ఎస్ ఇందుగుల ప్రధానోపాధ్యాయులు పద్మావతి,కొండ కింది శ్రీనివాసరెడ్డి (మాడ్గులపల్లి) ఎస్ఆర్‌పి, ఎల్ఈపి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు, మహిళ రిజర్వేషన్లలో ఓబీసీలకు సబ్‌కోటా, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, కేంద్ర క్యాబినేట్‌లో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా బీసీ విద్యార్థులకు వందశాతం ఫీజు రియంబర్స్‌మెంట్, జాతీయ స్థాయి ఓబీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని, బీసీలకు అట్రాసిటీ కేసులు లేకుండా చేయాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై సోమవారం విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గడ్డిపల్లి లోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గడ్డిపల్లి లోని పురవీధులలో తిరుగుతూ ల ప్లకార్డులు, స్లోగన్లు ఇచ్చుకుంటూ ప్రజలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఇప్పటికి అనేక గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన లేదని రూపుమాపటం అవగాహనతోనే సాధ్యమని పేర్కొన్నారు కార్యక్రమంలో పాఠశాలలోని అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు దండుకుని ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్

నవతెలంగాణ-మోటకొండూర్

కాంగ్రెస్ ఇచ్చిన 6వాగ్దానాలు అమలు చేయాలని బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు ఇట్టికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్,మండల అధ్యక్షులు తండ కృష్ణ, సీనియర్ నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, యువ మోర్చ అధ్యక్షులు భూమండ్ల సతీష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, జోరుక ఎల్లేష్, ఎస్సీ మోర్చ నాయకులు బైరపాక స్వామి, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, కృష్ణా రెడ్డి , పల్లా జితేందర్ రెడ్డి, ఎల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు, దండు ఉపేందర్, దాసం నాగరాజు, బాల్లనర్సింహులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలపై కళాకారులచే అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక కళామండలి కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు.సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని కాశితండ, జొన్నలగడ్డ తండ, బోడబండ గూడెం, గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. ఈప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పైన పాటల మాటల రూపంలో కళా ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ప్రతిరోజు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్లు ఈర్ల సైదులు ,గడ్డం ఉదయ, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు ,మద్దిరాల మంజుల, రాధ, మల్లెపాక శిరీష పాల్గొన్నారు.

ముగిసిన కార్తీక మాస పూజలు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ రోడ్‌లో గల అతి పురాతనమైన శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారం పోలీ స్వర్గంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ 21 ప్రదక్షణలు నిర్వహించారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసమాప్తి చేశారు. సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సహాయ అర్చకులు వలివేటి సాగర్ శర్మ, సిబ్బంది సతీష్, శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భగవద్గీత పోటీలో పెదనెమిల హైస్కూల్ విద్యార్థులకు రెండవ స్థానం

నవతెలంగాణ-నూతనకల్

జిల్లా కేంద్రంలో గల రవి మహల్ కన్వెన్షన్ లో సోమవారం జరిగిన భగవద్గీత కంఠస్థ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదనెమిల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచి బహుమతి పొందినట్లు ప్రధానోపాధ్యాయులు డి శివయ్య తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులు వల్లమల్ల అనన్య,మేన లక్ష్మి,మన్నెం సింధూజ లను, విద్యార్థులను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు ప్రశాంతిని అభినందించారు విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉమారాణి, వెంకయ్య, సువర్ణ లక్ష్మి, షమీం సుల్తానా, సుధీర్ కుమార్, విజయలక్ష్మి, సైదయ్య తదితరులున్నారు.

సీఎంకప్‌కు క్రీడాకారులు రిజిస్ట్రేషన్లకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో నిర్వహించబోయే చీఫ్ మినిస్టర్ కప్ 2024 సంబంధించిన క్రీడాంశాలలో గ్రామపంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ఎంపిక నిర్వహించడం జరుగు తుందని క్రీడలలో పాల్గొనే వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజయ్య తెలిపారు.ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

'ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి'

తెలంగాణ-మోతె

మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించిన ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజలను రైతులను సేకరించి కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాలకు అటంకం కలిగించే కంపెనీని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా ఇథనాల్ కంపెనీలకు అనుమతులు మంజూరు చేస్తుందని ఆయన విమర్శించారు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా వారి కొమ్ముకాస్తుందని విమర్శించారు కంపెనీలకు ఆహార ధాన్యాలను వినియోగించడం వలన భవిష్యత్తులో ఆహారం కొరత ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కంపెనీకి నీరు కూడా చాలా అవసరం ఉంటుందన్నారు పాలేరు జలాలు వాడటంలో ప్రజలకు త్రాగునీరు కొరత రైతులకు సాగునీరు కొరత ఏర్పడుతుందన్నారు ప్రజలకు క్యాన్సర్ వ్యాధులు శ్వాస సంబంధించిన వ్యాధు లు చర్మ వ్యాధులు వస్తాయన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గంటా నాగయ్య సైదులు బి శంకర్ పి కిరణ్ ఎర్ర ఉమేష్ నర్సమ్మ పి ముత్తయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఖాశీంపేటలో బేతెస్థ సెమీ క్రిస్మస్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ఖాసీంపేట 4వ వార్డులో సోమవారం బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్- కరుణ శ్రీ (హెప్సిబా)ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రసంగికులు హైదరాబాద్ కు చెందిన బిషప్ యం జాషువా-ఎస్తేర్ రాణి లు పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు చేశారు. అనంతరం వారికీ సన్మానం చేసి వారి చేతుల మీదుగా 100 మంది పేద వితంతు వృద్ధ మహిళ లకు దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి అరటి పండ్లు స్వీట్స్ పంచి పెట్టారు.అనంతరం 1000 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ ఇరుగు శాంసన్, పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా,పాస్టర్ బొక్క ఏలీయా రాజు, రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,సీనియర్ పాస్టర్ గుంటూరు బాబు రావు,రెవ. డా. పంది మార్కు,పాస్టర్ యం రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ హెూసన్నా, పాస్టర్ టి. కిరణ్ బాబు,పాస్టర్ పుల్లూరి బోయాజ్,పాస్టర్ పిట్టల సామెల్, యడవెల్లి యేసుపాదం,ఆదిమాళ్ళ బాబు, మామిడి ఉపేందర్, మీసాల తీతు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన నూతన కానిస్టేబుళ్లు

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ ఎస్సై చలికంటి నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. 2024 బ్యాచ్ కు చెందిన 5 గురు కానిస్టేబుళ్లు, 3 గురు మహిళా కానిస్టేబుల్ మొత్తం 8 మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పోలీస్ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కానిస్టేబుల్ లకు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచి పేరు సంపాదించాలన్నారు. బాధ్యతలు నిర్వహించే క్రమంలో తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఎస్సై తెలియజేశారు.

మాలల కుట్రలను తిప్పికొడతాం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవాలని చూస్తున్న మాలల కుట్రలను తిప్పికొడతామని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామిమాదిగ అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన దళిత సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలు ఎన్ని కుట్రలు చేసినా, వివేక్‌వెంకటస్వామి లాంటి వారు ఎన్ని కోట్లు ఖర్చుపెట్టి ఎన్ని మీటింగ్‌లు పెట్టినా ఎస్సీ వర్గీకరణను అడ్డుకోలేరని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బోయ రామచందర్, దేవేందర్, ఊదరి వెంకటేశ్‌మహాజన్, అల్మాసి పేట కిష్టయ్య, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, బండమీది మల్లేశ్, బద్రి లింగయ్య, ఊదరి శ్యామ్‌సుందర్, ఆరుట్ల లింగస్వామి, కట్టెల లింగస్వామి, తూర్పింటి రవి, సుక్క అర్జున్, బొమ్మ మల్లేశ్, బోదుల నరేశ్ పాల్గొన్నారు.



మల్లేశ్‌కు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రంలోని నిరుపేదకుటుంబానికి చెందిన బత్తిని మల్లేష్ కొన్నేండ్లుగా అనారోగ్యంతోబాధపడుతున్నాడు.ఆయన కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న స్థానిక గౌడసంఘం నాయకులు ఆయన్ను పరామర్శించారు.రూ.23వేల ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్, సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, సంఘం పట్టణ అధ్యక్షులు పంజాలనరసయ్య, సంఘం నాయకులు నాతి రాజు, గడ్డందశరథ, రంగ స్వామి, నాతి బాలరాజు, చెరుకు విష్ణు, పోతగాని మల్లేశం, రంగశేఖర్, మాద సత్తయ్య,బుసిగంపల శివ నారాయణతదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని రెడ్ల రేపాక క చెందిన సుక్క నర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుంతుండగా వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మండలంలోని పహిల్వాన్ పురం కు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఏర్పాటుచేసిన 10 వేల రూపాయలను సోమవారం బాధిత కుటుంబానికి ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

అందని ప్రధాని కిసాన్ యోజన పథకం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ప్రధాని కిసాన్ యోజన పథకం రైతులకు పంట సహాయం ఎకరాకు 2000 చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో రైతులకు అందడం లేదు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట ,నల్లగొండ జిల్లాల స్థాయిలో 2018 సంవత్సరం పూర్వం ఉన్న పాస్ పుస్తకాల చెందిన రైతులకు ప్రధాని కిసాన్ యోజన పథకం అందుతుందని, వ్యవసాయ విశ్లేషకులు రైతులు చెబుతున్నారు. సన్న కారు, చిన్న కారు రైతులకు ఎకరాకు 2000 వేల చొప్పున పంట సహాయం వచ్చిన ఎంతో ,కొంత ఆర్థికంగా ఊరట లభిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2018 సంవత్సరం తర్వాత రెండెకరాల వరకు పాస్ పుస్తకాలు చేయించుకున్న రైతులు దాదాపు లక్ష వరకు ఉంటారని వ్యవసాయ అధికారుల అంచనా ఉంది. దాదాపు 1000 మంది రైతుల ఉంటారు. ప్రధాని కిసాన్ యోజన పథకం, సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కావడంతో జీవో పాస్ అయితేనే రైతులకు ప్రధాని కిసాన్ యోజన పథకం అందుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మండలానికి ఐదు క్లస్టర్లు చొప్పున ఉండగా, ప్లాస్టర్ కు 200 మంది చొప్పున ఉండగా, దాదాపు 1000 నుండి 1200 మంది రైతుల వరకు , రెండే ఎకరాల లోపు పాస్ పుస్తక పాలు పొందిన రైతులు ఉన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులు ఏఈఓ లకు ,మండల వ్యవసాయ అధికారులకు, డివిజన్ వ్యవసాయ అధికారులకు పిఎం కిసాన్ అందేలా చూడాలని కోరగా, సంబంధిత అధికారులు ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ పరిశీలన అంశం ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ స్కీమ్ కావడంతో, గత ఆరు సంవత్సరాలుగా పాస్బుక్, పుస్తకాలు పొందిన రైతులకు న్యాయం చేయలేకపోతున్నామని చెబుతున్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్ లు చొరవ తీసుకొని 2018 సంవత్సరం నుండి పాస్ పుస్తకాల పొందిన రైతులకు పీఎం కిసాన్ పథకం అందేలా చూడాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి, తక్షణం రైతులకు న్యాయం చేయాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

గ్రామీణ పేద ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాలిగౌరారం

గ్రామీణ పేద ప్రజలకు లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకువాలని తహసీల్దార్ పి.యాదగిరి అన్నారు.శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురిజాల అనంతరామశర్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కోడలు రిటైర్డ్ లెక్చరర్‌గురిజాల వెంకటేశ్వర్లు- రామాదేవి సహకారంతో సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ శాలిగౌరారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరాన్ని తహసీల్దార్ ప్రారంభించి మాట్లాడారు.గ్రామీణ పేద ప్రజలు పట్టణ ప్రాంతాల హాస్పిటల్ కు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు ఉచిత వైద్య సేవలందించడం అభినందనీ యమన్నారు.అన్ని రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడంలో లయన్స్ క్లబ్బు ముందంధన్నారు.దాదాపు 300 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ వెంకటేశ్వర్‌రావు, ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఎంపీవో పద్మ, పంచాయితీ కార్యదర్శి విజయ్‌కుమార్, సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ దుబ్బాక రాముయాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ భిక్షం, ప్రోగ్రాం చైర్మెన్ రామడుగు వెంకట్రామశర్మ, లయన్స్ క్లబ్ సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, నిమ్మలఆంజనేయులు, మురారిశెట్టి కరుణాకర్, దాచవరం జగదీష్‌బాబు, నిమ్మల వీరస్వామి, బట్ట చినసైదులు, గండూరి విజయలక్ష్మి, కర్నాటి శివ శంకర్, కప్పల శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్లు కరీముల్లా, కిషన్, శ్రీలీనామాధురి, తేజశ్రీ, వైద్య సిబ్బంది వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ప్రతి ఒకరికీ సంక్షేమం

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు.భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌లో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయోత్సవ కార్యక్రమంలో హాజరై మాట్లాడారు. గతేడాది కింద సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వమే మన దగ్గరికి వచ్చేలా ప్రజాపాలన తీసుకోరావడం జరిగిందన్నారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వపథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం, నిర్లిప్తత ఉండకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందజేయడమే ముఖ్య ఉద్దేశం సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తున్న పథకాలను అందరికీ ప్రతి పేదవానికి అందాలన్నారు.ఈసందర్భంగా కాలనీ ప్రజలతో కలిసి కాలనీలో ఉన్న పిచ్చిమొక్కలు పీకి పరిశుభ్రతను చాటారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్,గోపేబాబు, మున్సిపల్ సిబ్బంది పొట్ట శ్రీనివాస్, వసంత, బర్రె శ్రీధర్, మంజు, రాధా, పాల్గొన్నారు.